ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 31 డిసెంబర్ 2025 | ■ 15 పేజీలు



వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహావిష్ణు, వేంకటేశ్వరస్వామి ఆలయాలు కిటకిటలాడాయి. రామ మందిరాలు కూడా రద్దీగా మారాయి. వేకువ జామునే దేవాలయాలకు భారీగా చేరుకున్న భక్తజనం .. గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించి.. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకున్నారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించి.. పులకించిపోయారు. మొత్తంగా అంతటా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# నమో.. నారాయణాయ!

■ ప్రభాత సమాచారం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారింది. ప్రతీ పనికి ఓ రేటు కట్టి మరీ పైసలు వసూలు చేస్తున్నారు. కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా పని కావడం లేదు. దీంతో కొందరు పైసలు ఇస్తూ పనులు చేయించుకుంటుండగా.. మరీ కొందరు రాజకీయ పలుకుబడితో పనులు చేయించుకుంటున్నారు. కార్యాలయంలో పని చేసే ఓ ఉన్నతాధికారి బహిరంగంగానే డబ్బులు వసూలు చేస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఇటీవల పట్టణంలోని టేకులబస్తీకి చెందిన ఓ మహిళ ఇంటి నెంబర్ వివరాల కోసం వెళితే డబ్బులు ఇవ్వనిదే పనికాదని, లేదంటే పెద్ద సార్ వద్దకు వెళ్లండి చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు కావాల్సిన పనులు చేయాలి. ఇందుకోసం సర్కారు వారికి జీతాలు చెల్లిస్తున్నది. అవినీతికి అలవాటు పడిన అధికారులు లంచాల పేరిట సామాన్యులను వేధిస్తున్నారు. పైసలు ఇవ్వనిదే పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా పనిని బట్టి మూడు, ఐదు, ఏడు, 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలి. కాగా.. అధికారులకు చేయి తడపనిదే బెల్లంపల్లి మున్సిపాలిటీలో పనులు జరగడం లేదని.. ఏసీబీ అధికారులు దృష్టి సారిస్తే అవినీతి అధికారుల బండారం బయటపడుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.




- ■ లంచాలకు కేరాఫ్‌గా బెల్లంపల్లి మున్సిపాలిటీ
- ■ బెల్లంపల్లి మున్సిపాలిటీలో బహిరంగ వసూళ్లు
- ■ ఇంటి నంబర్ కావాలంటే వారి చేయి తడపాల్సిందే..
- ■ పైసలిస్తేనే పని ■ పట్టణ ప్రజలను పట్టిపీడిస్తున్న అధికారులు
- ■ వరుస ఘటనలు జరుగుతున్న మారని తీరు
- ■ పట్టించుకోని ఉన్నతాధికారులు ■ మధ్యవర్తులతో బేరాసారాలు
- ■ బెల్లంపల్లి మున్సిపాలిటీపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని పట్టణ వాసుల వేడుకోలు

# పనికో రేటు..

# అవినీతి రూటు..!





12



15

## పవిత్ర గంగాజలం కోసం పాదయాత్ర

- ■ ముగిసిన నాగోబాత జాతరత ప్రచారం ■ నాగోబా జాతరకు అంకురార్పణ
- ■ హస్తిన మడుగుకు మెస్రం వంశీయులు ■ మురాడి నుంచి 'పవిత్ర' పాయాత్ర
- ■ 7న జలం సేకరించి తిరుగుపయనం ■ 18న మహాజపూజతో జాతర ప్రారంభం

కేస్లాపూర్ నాగోబా మహాపూజకు అవసరమైన పవిత్ర గంగాజల సేకరణకు మెస్రం వంశీయులు మంగళవారం పాదయాత్ర ప్రారంభించారు. మహాపూజపై కటోడ మెస్రం హనుమంత్‌రావ్, పర్దాన్ మెస్రం దాదారావ్ ప్రచారం ముగించుకుని కేస్లాపూర్‌కు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా మెస్రం వంశీయులు మంగళవారం గ్రామంలోని నాగోబా మురాడి వద్ద సమావేశమయ్యారు. గంగాజల సేకరణ పాదయాత్ర, జాతర నిర్వహణపై చర్చించారు. ఝూరి (కలసం) దేవతకు వంశీయులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం పవిత్రమై గంగా జల సేకరణ పాదయాత్ర ప్రారంభించారు.

## స్కూల్ ఆటోను ఢీకొట్టిన ట్రాలీ

- ■ విద్యార్థులకు గాయాలు
- ■ లక్షెట్టిపేట చర్చీ వద్ద ప్రమాదం
- ■ కాలువలో పడిపోయిన ఆటో
- ■ ముగ్గురి పరిస్థితి విషమం
- ■ హుటాహుటిన మంచిర్యాల ఆస్పత్రికి తరలింపు
- ■ తప్పిన ప్రాణాపాయం
- ■ ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు-6లో





11

## సోయా రైతుల ఆందోళన

- ■ ప్రతీ గింజనూ ప్రభుత్వం కొనాల్సిందే
- ■ బీజేపీ నాయకురాలు సుహాసిని రెడ్డి
- ■ మార్కెట్ యార్డు ఎదుట రైతుల ధర్నా
- ■ రోడ్డుపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- ■ రైతు పోరుకు ప్రతిపక్షాలత మద్దతు
- ■ దిగివచ్చిన మార్కెటింగ్ శాఖ యంత్రాంగం

ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతుల ఆందోళనలు రోజురోజుకు ఉధృతం అవుతున్నాయి. మంగళవారం సోయాబీన్ పంటను కొనుగోలు చేయాలంటూ ఆదిలాబాద్ మార్కెట్ యార్డు నుండి రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డు గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పత్తి వాహనాలు మార్కెట్ యార్డులోనికి వెళ్లకుండా రైతులు అడ్డుకున్నారు. ఆందోళనతో యార్డులో పత్తి కొనుగోళ్లు ఒక్కసారిగా నిలిచిపోయాయి.



## మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

## ఏసీబీ వలలో మండల సర్వేయర్, ప్రైవేటు ఉద్యోగి

■ డిమార్ట్ చేసినందుకు రైతు నుంచి 15వేల డిమాండ్ ■ నిర్మల్ తహసీల్దార్ కార్యాలయంలో ఘటన





# వైకుంఠాధిపతి.. వరదాత

## గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- ఘనంగా వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వార దర్శనాలకు పోటెత్తిన భక్తులు
- ఆలయాల వద్ద బారులు తీరిన భక్తులు
- పూజలు నిర్వహించిన సీపీ, కలెక్టర్ దంపతులు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వహకులు

**మందమర్రి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని పలు ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. స్వామి వారి దర్శనం కోసం ఆలయాల వద్ద క్యూకట్టారు. స్థానిక వెంకటేశ్వర ఆలయంలో ఉదయం నుంచే భక్తులు క్యూకట్టారు. పంచముఖ ఆంజనేయ ఆలయం వద్ద కూడ భక్తులు బారులు తీరారు. పెట్టుకొని మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి నేతృత్వంలోని ఎస్ఐ



రాజశేఖర్, తగు చర్యలు చేప ట్టా రు. కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా దంపతులు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దంపతులు, డీసీపీ భాస్కర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానందం దంపతులు, మందమర్రి జీఎం రాధాక్రిష్ణతో పాటు సీఐ శశిధర్‌రెడ్డి, తహసీల్దార్ సతీష్‌పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు అనంత చార్యులు ప్రసాదాలు అందజేశారు.

**శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో...**

**ఖానాపూర్ :** హరిహర క్షేత్ర ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని హరిహర స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. నిర్మల్ ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలోని పురాతనమైన ఉత్తరం దిశగా ప్రవహించు గోదావరి నది తీరాన వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి



ఉత్సవ విగ్రహాలతోను పల్లకి సేవ భక్తులు భక్తి శ్రద్దలతో హరిహర నామస్మరణంతో ఊరేగింపుగా పురవీధుల గుండా వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉత్తర ద్వారం ద్వారా ఆలయం లోకి తీసుకెళ్లి ప్రతిష్టించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయంలో ప్రధాన అర్చకులు ఆచార్య కోటపెల్లి



అనీష్, ఆచార్య కోటపెల్లి నితీష్ ఆధ్వర్యంలో స్వామి వారికి వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు . భక్తులు భక్తి శ్రద్దలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం ఉత్తర ద్వారం ద్వారా భక్తి శ్రద్దలతో క్యూలో వెళ్లి స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. మండలంలోని మస్కాపూర్ లోని శ్రీ సీత రామాలయంలో, ఖానాపూర్‌లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో, పెంబి మండల కేంద్రంలోని హరిహర ఆలయంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు గ్రామ సర్పంచ్ భక్తి వెంకట రాములు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్ నాయక్, శ్రీనివాస్, కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# ఏసీబీ వలలో మండల సర్వేయర్, ప్రైవేటు ఉద్యోగి

- డిమార్ట్ చేసినందుకు రైతు నుంచి 15వేల డిమాండ్
- ప్రైవేటు ఉద్యోగి ద్వారా 5వేలు తీసుకున్న అధికారి
- నిర్మల్ తహసీల్దార్ కార్యాలయంలో ఘటన

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ నిర్వహించే దాడిలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబట్టినట్టు ఏసీబీ డీఎస్పీ మధు తెలిపారు. నిర్మల్ టౌన్ ల్యాండ్ రికార్డ్ సర్వేయర్‌గా వస్తున్న బాలకృష్ణ వర్మ నిర్మల్ రూలర్ ఇన్చార్జి కూడా కొనసాగుతున్నారు. నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఓ రైతు తన పంట భూమికి సంబంధించిన సర్వే చేసి డిమార్ట్ చేసేందుకు మండల



సర్వేలను సంప్రదించారు. సర్వేయర్ బాధితుల వద్ద నుంచి 15000 లంచం అడిగారు. వారం రోజుల క్రితం రైతు 5000 ఇచ్చాడు. మిగతా 10,000 చెల్లించాలని రైతుపై సర్వేయర్ రికార్డ్‌లో పార్ట్ టైంగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు డిమాండ్ చేసినట్టు తెలిపారు. అంత డబ్బు ఇచ్చుకోలేదని 5000 ఇస్తామని రైతు చెప్పిన అధికారులు ఆ పనికి ఒక్కొక్క 7500కు బేరం కుదుర్చుకున్నారు. దీంతో మంగళవారం 5000 సర్వేయర్ బాలకృష్ణ వర్మ అసిస్టెంట్ నాగరాజుకు ఇవ్వాలని సర్వేయర్ పేర్కొన్నట్టు తెలిపారు. వెంటనే రైతు అదిలాబాద్ ఏసీబీ డీఎస్పీని ఆశ్రయించాడు. దీంతో లంచం రూ.5వేలు ఇచ్చే సయంలో నిఘాఉంచి నాగరాజును పట్టుకున్నారు. అతన్ని విచారించగా తాను సర్వేయర్లు చెప్తేనే డబ్బులు తీసుకున్నానని చెప్పటంతో ఏసీబీ అధికారులు వారిని కూడా అదుపులో తీసుకొన్నారు.



### ఖేల్ ఇండియాలో కేజీబీవీ

## విద్యార్థినికి వెండి పతకం

**దిలావర్‌పూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** దిలావర్‌పూర్ మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎం.అక్షయ 'ఖేల్ ఇండియా' కిక్‌బాక్సింగ్ విభాగంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన పోటీల్లో ద్వితీయ విజేతగా నిలిచి వెండి పతకాన్ని సాధించింది. ఈ విజయంతో పాటు ఆమెకు రూ. 6,000 నగదు బహుమతి లభించింది. పతకం సాధించిన అనంతరం విద్యాలయానికి చేరుకున్న అక్షయను తోటి విద్యార్థులు బ్యాండ్ వాయిద్యాలతో ఘనంగా స్వాగతించి, మిఠాయిలు తినిపించారు. అనంతరం సన్మాన సభ ఏర్పాటు చేసి అక్షయను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అపర్ణ మాట్లాడుతూ పట్టుదలతో సాధన చేస్తే సాధించలేనిది ఏదీ లేదని అక్షయ నిరూపించిందన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు పాల్గొనాలి. అక్షయ విజయం పాఠశాలకు గొప్ప పేరు తీసుకొచ్చిందన్నారు. ద్వితీయ పతకం సాధించిన అక్షయను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# నేడు జాబ్ మేళా

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో నిరుద్యోగ యువత యువకులకు బుధవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం నాయక్ తెలిపారు. హెచ్సీఎల్ టెక్ కంపెనీలో పలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్ డిగ్రీ బి.టెక్ పాసైన వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో బుధవారం నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బస్సు డిపో ఎదుట గల ఏఐహెచ్డీసీఎల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సోయా రైతుల ఆందోళన

**బేల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతుల నేడు కూడా ఆందోళనలు కొనసాగిస్తున్నారు. సోమవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌లో అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. సోయా పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు రంగు మారిందని, తేమ ఎక్కువగా ఉందని చెబుతూ పంటను తిరస్కరిస్తున్నారని రైతులు ఆరోపించారు. వర్షాల కారణంగా దిగుబడి తగ్గడంతో పాటు కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందని, క్వింటాల్‌కు రూ.1000 వరకు నష్టం వస్తోందని వాపోయారు. ఈ క్రమంలో పత్తి వాహనా



లను అడ్డుకుని మార్కెట్‌లో కొనుగోళ్లను నిలిపివేశారు. బేల మండలంలో రైతులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. గత కొన్ని నెలలుగా బజార్‌హత్నూర్, బేల, ఇచోడా మండలాల్లో రాస్తారోకోలు, బంద్‌లు జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గిరిజన రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

# విద్యార్థి ఆత్మహత్య

**దండేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** క్రికెట్ ఆడవద్దని తల్లి మందలించినందుకు సూసైడ్ చేసుకున్నాడు కుమారుడు. దండేపల్లిలో 9వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల ఆకర్ష్ ఇంటి పట్టున ఉండకుండా క్రికెట్ ఆడటానికి వెళ్తున్నాడని తల్లి శ్రీదేవి మందలించింది. దీంతో మనస్థాపం చెందిన ఆకర్ష్. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. అయితే ఎంతసేపటికీ తలుపులు తెరవక పోవడంతో అనుమానం వచ్చిన తల్లి భయంతో ఇరుగుపొరుగు వారిని పిలవగా తలుపులు బద్దలు కొట్టి చూడగా ఆకర్ష్ ఫ్యాన్‌కు వేలాడుతున్నాడు. ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

# గోవింద నామస్మరణతో పులకరించిన చెన్నూరు జగన్నాథ ఆలయం

**చెన్నూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని జగన్నాథ స్వామి ఆలయంలో భక్తులు పోటెత్తినారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని, మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. ఉదయం 5 గంటల నుంచి స్వామివారి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మోహనా చారి ఆధ్వర్యంలో స్వామివారి విగ్రహాలను అంగరంగ వైభవంగా ఎంతో సుందరీకారంగా అలంకరించినారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం పులకరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా పట్టణ సీఐ దేవేందర్ రావు, ఎస్ఐ సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.






# న్యూ ఇయర్ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

**- పట్టణంలో ప్రత్యేకంగా 15 డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్‌పోస్టుల ఏర్పాటు**
**-నూతన సంవత్సర వేడుకలలో డీజేలకు అనుమతి లేదు- ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్**
**-ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు, ప్రజలు పోలీసులు సూచించినటువంటి సూచనలను పాటించాలని ఒక ప్రకటనలో తెలియజేశారు. 31 రాత్రి మరియు నూతన సంవత్సరం సందర్భంగా యువత ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు లోబడి వేడుకలను నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా వేడుకలు నిర్వహణ చేపట్టాలని తెలిపారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లా పోలీసు వ్యవస్థ పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 30 డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు, ముఖ్యంగా పట్టణంలో 15 చెక్పోస్టులను ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహనాలు సీజ్ చేస్తూ, వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వాహనదారులు రాంగ్ సైడ్ డ్రైవింగ్, రేష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్ లాంటివి చట్ట విరుద్ధమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపినట్లు అయితే వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు తప్పవని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే లకు అనుమతులు లేవని, నూతన సంవత్సరం సందర్భంగా రోడ్లపై కేక్ కటింగ్ లు చేస్తూ ఉన్న వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇళ్లపై సౌండ్ బాక్స్‌లతో, మైక్ సిస్టంలతో వేడుకలను నిర్వహించే వారు కచ్చితంగా పోలీస్ అనుమతులను తీసుకోవాల్సిందని సూచించారు. అనుమతులు లేనిదే ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, ప్రోగ్రామ్లను నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. ఎలాంటి ప్రైవేటు ఈవెంట్లను నిర్వహించాలన్న వారు ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖ అనుమతులను తీసుకోవాలని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో టపాకాయలు వెలిగించరాదని తెలిపారు. యువత నిబంధనలకు లోబడి వ్యవహరించాలని పట్టణాల్లో రేసింగ్‌లో చేస్తూ పట్టుబడితే పోలీసు చర్యలు తప్పవన్నారు. ప్రతి మండల పరిధిలో ఒకే విధమైన నిబంధనలు ఉంటాయని తెలిపారు.



## స్వామి వారి సన్నిధిలో
# ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వామి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీకి కమిటీ సభ్యులు ఘన సత్కారం చేసి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ సిఐలు సునీల్ కుమార్, నాగరాజు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మార్వాడీ ధర్మశాలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పూజారి సునీల్ శర్మ, రమేష్‌లు స్వాగతం పలికారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వారితో అర్చన చేయించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మహేష్ కేతన్, విలాస్, మల్పని, సీనియర్ అసిస్టెంట్ రమణ పాల్గొన్నారు.





# జిల్లాలో చైనా మంజా నిషేధం

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లా పరిధిలో చైనా మంజాపై పూర్తిగా నిషేధం ఉన్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చైనా మంజాపై నిషేధం విధించిన నేపథ్యంలో, నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా లేదా దాని వల్ల ఎవరికైనా ప్రమాదం సంభవించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని, జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు చేస్తారని తెలిపారు. ఇప్పటివరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారయ్యే చైనా మంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు, సాధారణ ప్రజలు, వాహనదారులు మరియు పక్షులకు ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. చైనా మంజాతో గాలిపటాలు ఎగురవేసే సమయంలో గతంలో అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు సైతం తీవ్రంగా గాయపడిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఈ కారణాల వల్లనే చైనా మంజాపై పూర్తిస్థాయి నిషేధం విధించబడిందని అన్నారు. చైనా మంజా విక్రయాలు, వినియోగంపై పర్యావరణ పరిరక్షణ చట్టం -1986 ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడా చైనా మంజా విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా చైనా మంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సోమవారం నిబంధనలు అతిక్రమించి చైనా మాంజాను అమ్ముతున్నటువంటి కూరగాయల శ్రీనివాస్ అనే వ్యక్తిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మూడు రోజుల్లో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు కేసులు నమోదు అయినట్లు, ఐదు కేసులలో 30 వేల విలువగల 40 చైనా మంజ చేరకాలను స్వాధీనం తెలుసుకోవడం జరిగింది అని తెలిపారు. నిబంధనలకు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన



**దండేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసే విధానం కేంద్ర ప్రభుత్వం విధానం మార్చుకోవాలని మాజీ అధ్యక్షురాలు కొక్కిరల సురేఖ అన్నారు. మంగళవారం దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఉపాధి కూలీలతో నిరసన చేపట్టిన ఆమె కిషన్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. మహాత్మా గాంధి పేరు ఉపాధి పథకం నుండి తీసివేస్తే దేశ వ్యాప్తంగా నిరసన చేపడతాం అని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్టుగా కేంద్ర ప్రభుత్వం 99 శాతం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఛైర్మెన్ కొట్నక్ తిరుపతి, జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ గడ్డం నాగరాణి, మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్ మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**నెన్నెల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతిగదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### పంట మార్పిడి విధానం ద్వారా

# అధిక దిగుబడి సాధ్యం

- వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలి
- జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాలను అధికారులు గుర్తించాలి
- నిబంధనల ప్రకారం యూరియా అందించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి ఈ.శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనితలతో కలిసి డివిజన్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, పశు వైద్య-పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానం అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థిక అభివృద్ధి చెందవచ్చని తెలిపారు. వరి, పత్తి, మొక్కజొన్న పంటలు మాత్రమే కాకుండా వాణిజ్య పంటలు, కూరగాయల సాగు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా వరి పంట సాగు విస్తీర్ణం అధిక మొత్తంలో ఉన్నందున రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంభించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూల ప్రాంతాల ను గుర్తించాలని, పంట సాగుతో కలిగే లాభాలపై రైతులకు వివరించి సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. తద్వారా జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపొందుతుందని, రైతులకు ఆర్థికంగా లాభం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నమోదు అయిన సాగు విస్తీర్ణానికి అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, జిల్లాలో యూరియా పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేసి కార్యచరణ ప్రకారం అవసరమైన ప్రతి రైతుకు నిబంధనల ప్రకారం యూరియా అందించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, పశు వైద్య – పశుసంవర్ధక శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి



- ఆహార భద్రత ప్రమాణాలను అమలు చేయాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయడంపై సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆహార భద్రత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను 90 రోజుల్లోగా తప్పనిసరిగా పరిష్కరించాలి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత అమలులో జిల్లా విద్యాశాఖ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖలు పరస్పర సహకారంతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో ఆహార భద్రత ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమాల కోసం జిల్లా నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, దాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గత త్రైమాసికంలో ఆహార భద్రతా శాఖ చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, తనిఖీలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, బాసర జోన్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ టి. నాయక్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రత్యూష పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

# వేగవంతం చేయాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, ముడి సామాగ్రి, మ్యాన్ పవర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇప్పటివరకు మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లభించిన అనుమతులు, వివిధ దశల వారిగా నిర్మాణం పూర్తయిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎక్కడా కూడా ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పర్యవేక్షిస్తూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హౌసింగ్ పిడి రాజేశ్వర్, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సహకార బ్యాంకు సేవలు కీలకం

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 2026 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో రైతులు, సహకార సంఘాలకు ఆర్థిక సహాయం అందించడంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో బ్యాంక్ సేవలను మరింత విస్తరించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. బ్యాంక్ అధికారులు 2026 సంవత్సరంలో బ్యాంక్ చేపట్టనున్న కార్యక్రమాలు, సేవల విస్తరణపై కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మోహన్, బ్యాంక్ ఇన్‌చార్జ్ సీఈఓ రవి, జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్లు, ఇతర బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



# ఓటర్ జాబితా డౌన్‌లోడ్ చేసుకోవాలి





వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు. టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్, తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ పోల్ నుంచి ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకునే విధానంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. పలు అనుమానాలు నివృత్తి చేశారు. రాష్ట్ర స్థాయిలో నోడల్ అధికారులు సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటారని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఓటర్ జాబితా డౌన్ లోడ్ చేసుకొని వార్డుల వారీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. రేపు సాయంత్రం ఐదు గంటలలోగా వార్డుల వారీగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసేందుకు పనులు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర కీలకం

## 13 స్ట్రక్చర్ సమావేశంలో జీఎం రాధాకృష్ణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల కృషి అత్యంత కీలకమైనదనీ మందమర్రి జీఎంఎస్ రాధాకృష్ణ అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన మంగళవారం గుర్తింపు సంఘం (ఏఐటియుసి) యూనియన్‌తో 13వ స్ట్రక్చర్ మీటింగ్ జరిగింది. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియుసి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఏఐటియుసి, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏఐటియుసి లీడర్లు పాల్గొన్నారు. జీఎం ఎన్ రాధాకృష్ణ, మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. గడిచిన సమావేశంలో జరిగిన పనుల పురోగతి గురించి చర్చించారు. ఈ సందర్భంగా జి.ఎం.ఎన్ రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు, ఇప్పటి వరకూ ఉత్పత్తి లక్ష్య సాధనలో ఎలా సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. సమావేశంలో ఎస్ఓ టు జిఎం జీఎల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, కెకె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, కేకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎంఈ అండ్ ఎం.సురేష్, సివిల్ ఎస్ఇ రాము, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డివైసీఎంవో ఎం.మధు కుమార్, కే.కే డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, డి.వై.పి.ఎం సందీప్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్‌అలీ ఏఐటియుసి మందమర్రి వైస్ ప్రెసిడెంట్ సుదర్శనం, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, సీనియర్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



---




### మధ్యాహ్న భోజన

# కార్మికులకు న్యాయం చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్.త్రివేణి, రాజేందర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు, మెస్ చార్జీలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేతనాలు రాక అప్పుల ఊబిలో చిక్కుకుని, షావుకార్ల వద్ద అప్పులు చేసి పిల్లలకు భోజనం వండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక కోడిగుడ్డు ధర రూ.8–9 వరకు ఉండగా ప్రభుత్వం కేవలం రూ.6 మాత్రమే ఇస్తోందని కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలి లేదా ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కౌటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన కార్మికులను అకారణంగా తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ లేకుండా, కేవలం ఆరోపణల ఆధారంగా కార్మికులను విధుల నుంచి తొలగించడం సరికాదని తెలిపారు. సంబంధిత ఉపాధ్యాయుడిపై తగిన చర్యలు తీసుకుని, తొలగించిన కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వెలిశాల కృష్ణమాచారి, జిల్లా కార్యదర్శి పాగిడి పాయతో పాటు రూప మడావి, చంద్రకళ, స్రవంతి, అనసూయ, ప్రణీత, బాగుబాయి, లక్ష్మి, ఊర్మిళ, శ్యామల, సమత తదితరులు పాల్గొన్నారు.

---

### సాంకేతికతను సద్వినియోగం

# చేసుకుంటూ ముందుకు సాగాలి

**దండేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

ప్రతి విద్యార్థి సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని వెరబెల్లి ఫౌండేషన్ అధ్యక్షుడు రఘునాథరావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం వెలుగనూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన మంగళవారం ఐదు ల్యాప్‌టాప్‌లు, టీవీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులు కష్టపడి చదువుకొని ముందుకు రావాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలోలో ప్రతి విద్యార్థి సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటేనే భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అనంతరం సర్పంచ్‌గా ఎన్నికైన మానస తులసి, రఘునాథరావుని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, భాజపా నాయకులు రవి గౌడ్, రాజయ్య పాల్గొన్నారు.




---

# క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎంఎంసిఏ రైడర్స్ గెలుపు



**బెల్లంపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని ఏ.ఎం.సీ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ లీగ్ టోర్నమెంటులో ఎంఎంసీఏ రైడర్స్ జట్టు గెలుపొందింది. ఫైనల్ పోటీలో ఎంఎంసిఏ రైడర్స్ జట్టు ఎంఎంసీఏ బ్లాస్టర్ జట్టును ఓడించింది. 18 ఓవర్ల మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన బ్లాస్టర్స్ జట్టు 16 ఓవర్లలో 93 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా రైడర్స్ జట్టు 16 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా అభి, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా శ్రీకాంత్ ఎంపిక అయ్యాడు. బెస్ట్ బౌలర్‌గా చందు, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా నవం ఎంపికయ్యారు. విజేతలకు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ నాయకులు నాతరి స్వామి మాట్లాడుతూ క్రికెట్ విజేతలను అభినందించారు. క్రీడలకు తమ పార్టీ తగిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. బెల్లంపల్లిలో క్రికెట్ అభివృద్ధి కోసం మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఎంతగానో కృషి చేస్తున్నదని ప్రశంసించారు. ప్రస్తుతం అద్దె స్థలంలో నిర్వహిస్తున్న అకాడమీకి ఎమ్మెల్యేను సంప్రదించి తగిన ప్రభుత్వ స్థలాన్ని అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలోపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, కెరీర్ గ్రూపు చైర్మన్ గడ్డం రాజేష్ గౌడ్ తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్, కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, ఎస్ జీ ఎఫ్ జోనల్ సెక్రెటరీ గోపాల్, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేష్,పి.డి బాబురావు, క్రికెట్ అకాడమీ కోచ్ దేవిడ్ పాల్గొన్నారు. ఎంపైర్లుగా గౌతం,హరీష్, దుర్గయ్య కామెంటేటర్ గా దినేష్ వ్యవహరించారు.

---



### విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో

# విద్యా బోధన చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల పరిధిలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, వంటశాల, ప్రహరీ గోడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో పరిశుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంలో పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో పాఠ్యాంశాలు బోధించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



---

# బెజ్జూరులో ముక్కోటి ఏకాదశి వేడుకలు



**బెజ్జూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం తెల్లవారుజామున స్వామివారికి జలాభిషేకం, పంచామృత స్నానం అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి వారిని దర్శించుకునేందుకు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్, తదితర జిల్లాల, సిర్పూర్ నియోజకవర్గం లోని వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీనితో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.అనంతరం హారతి, తీర్థప్రసాదాలు వితరణ చేశారు. స్వామివారిని దర్శించుకున్న అధికారులు: ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్, ఎంపీ ఓ గాజుల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి, కార్యదర్శి వైకుంఠం, బెజ్జూర్ కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ అరుణ, ఆయా శాఖల అధికారులు సైతం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తంగేడి పల్లి మహేష్, మాజీ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, కొండ్రా జగ్గా గౌడ్, సుధాకర్ గౌడ్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులతో వెళ్తున్న ఆటోను ఢీకొట్టిన బొలెరో ట్రాలీ

■ ఆరుగురు విద్యార్థులకు గాయాలు ■ లక్షెట్టిపేట సీఎస్ఐ చర్చీ వద్ద ప్రమాదం ■ కాలువలో పడిపోయిన ఆటో ■ ముగ్గురి పరిస్థితి విషమం ■ మంచిర్యాల ఆస్పత్రికి తరలింపు ■ విద్యార్థులకు తప్పిన ప్రాణాపాయం



**లక్షెట్టిపేట, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో మంగళవారం ఉదయం సీఎస్ఐ చర్చి గేటు ముందు స్కూల్ విద్యార్థులను తరలిస్తున్న ఆటోని బొలెరో ట్రాలీ ఢీకొనడంతో ఆరుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకెళితే పట్టణానికి చెందిన రామస్వామి అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో రోజు మాదిరిగా భగత్ సింగ్ నగర్కు చెందిన 9 మంది విద్యార్థులను లక్షెట్టిపేట పట్టణంలోని బాలికల పాఠశాల బాలుర పాఠశాలకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలోనే సీఎస్ఐ చర్చ్ గేటు ముందుకు రాగానే లక్సెట్టిపేట వైపు నుంచి ఆంధ్ర బోర్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఆటో రోడ్డు పక్కన ఉన్న కెనాల్ లో పడిపోయింది. వెంటనే స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించి గాయపడ్డ విద్యార్థులను లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం కొంతమందికి ఎక్కువ గాయాలు కావడంతో మంచిర్యాల ఆసుపత్రికి వైద్యుల సూచన మేరకు పంపించారు. ఆటో డ్రైవర్ రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.





## హిందూ వాహిని ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

**జన్నారం, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న అరాచకాలపై నిరసనగా హిందూ వాహిని ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో జన్నారం మండల హిందూ వాహిని సభ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తాం



**జైనూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
గ్రామంలో నెలకొని సమస్యలు పరిష్కరిస్తామని జంగాం సర్పంచ్ అనూషయా అర్జున్, ఉప సర్పంచ్ సయ్యద్ సజ్జద్లు అన్నారు. మంగళవారం జంగం పంచాయతీలోని సడక్ గూడ కాలనీలో బోరు బావిలో మోటర్ లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు సర్పంచ్ ఉప సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన వీరు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దగ్గరుండి పనులు చేయించారు. ఈ సందర్భంగా వారు స్థానికులతో మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పంచాయతీ ప్రజలు తమకు గెలిపింవారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పంచాయతీలోని సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. గ్రామపంచాయతీ పరిధి లోని గ్రామాల అభివృద్ధికి పాటు పడతామన్నారు. ఏసమస్య ఉన్న తమ దృష్టికి ప్రజలు తీసుకు రావాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**లక్షెట్టిపేట, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీ పరిధిలోని గంపలపల్లి గ్రామానికి చెందిన రాందేని మల్లేష్ (57) రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ఢీకొని మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం మృతుడు సోమవారం సాయంత్రం తన ఇంటి నుంచి కిరాణా సామాన్లు తీసుకురావడానికి వెళ్లి తిరిగి వస్తున్నాడన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర బోర్ మహేంద్ర షోరూం ఎదుట కరీంనగర్ చౌరస్తా నుంచి ఉత్కూర్ వైపు వస్తున్న రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ను యుగేందర్ అనే వ్యక్తి అతివేగంగా నడుపుతూ రోడ్డుపక్కన నడుచుకుంటూ వెళ్తున్న రాందేని మల్లేష్ను వెనుక నుంచి ఢీకొట్టాడన్నారు. ఈ ప్రమాదంలో మల్లేష్కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో ఆయన మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య సత్తవ్వతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య రాందేని సత్తవ్వ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



## ఖాందేవ్ జాతరను విజయవంతం చేయాలి



**నార్నూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
తోడసం వంశస్తుల ఆధ్వర్యంలో జనవరి 2వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఖాందేవ్ జాతరను విజయవంతం చేయాలని నార్నూర్ సర్పంచ్ బానోత్ కావేరి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద జాతరకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పుష్య మాసాన్ని పురస్కరించుకొని తోడసం వంశస్తుల ఆచారం ప్రకారం ఖాందేవ్ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభిస్తారని,ఆ వంశం ఆడపడుచు సుమారు మూడు కిలోల నువ్వుల నూనె తాగడం ఈ జాతరకు ప్రత్యేకమైన విశిష్టత ఉందన్నారు. జాతర సందర్భంగా ఆటల పోటీల నిర్వహణ కూడా ఉంటుందని, చిరు వ్యాపారస్తులు రావాలన్నారు. అన్ని వర్గాల సహకారంతో జాతరను విజయవంతం చేద్దామని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెస్రం రూప్ దేవ్, జాతర నిర్వహకుడు తోడసం నాగోరావ్, ఉప సర్పంచ్ మహ్మద్ ఖురేసి, దళిత రత్న అవార్డు గ్రహీత వార్డ్ సభ్యుడు కోరాల మహేందర్, సహకార సంఘం మాజీ చైర్మన్ సురేష్, నాయకులు కైలాస్, కాంతారావు, వసంతరావ్ పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో డిసెంబర్ 31 వేడుకల నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారం కమిషనరేట్ నుండి ఓ ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 31 వేడుకలకు సంబంధించి పలు సూచనలను తెలియజేశారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆసిఫాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలో కొత్త నాయకత్వం



**ఆసిఫాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్గా ఇరుకుల్ల మంగను, ఆత్మ కమిటీ చైర్మన్గా సత్తన్నను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఆసిఫాబాద్ డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరుకుల్ల మంగ, సత్తన్నలతో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కన్నను సుగుణక్క శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తమపై ఉంచిన విశ్వాసాన్ని న్యాయంగా నిలబెట్టుకొని, రైతుల సంక్షేమం కోసం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, ఆత్మకమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని సుగుణక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ కృషి, సేవా దృక్పథానికి గుర్తింపుగా ఈ నియామకాలు వచ్చాయని పేర్కొన్న సుగుణక్క, కష్టపడి పనిచేసే నాయకులకు తప్పకుండా పార్టీలో గౌరవం, బాధ్యతలు లభిస్తాయని స్పష్టం చేశారు. రైతుల సమస్యల పరిష్కారం, మార్కెట్ సదుపాయాల మెరుగుదల, వ్యవసాయ అభివృద్ధికి ఈ కమిటీలు కీలకంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీకోసం కష్టకాలంలో అండగా నిలిచిన వారికి అవకాశం కల్పిస్తామని టీపీపీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్లు చెప్పిన విధంగానే ఈ పదవులు దక్కాయి. మంగసుదీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాజాగా ఆమెకు మార్కెట్ చైర్మన్ పదవి దక్కడం పట్ల పార్టీ నేతలు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పరిశీలించి.. సూచనలు చేసి

**కాగజ్నగర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
కాగజ్నగర్ మండలం ఈసుగాం, దహెగాం, పెంచికలపేట పోలీస్స్టేషన్ల మంగళవారం ఎస్పీ నితికా పంత్ తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. ఈసుగాం పోలీస్ స్టేషన్లో ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు కేసులపై సూచనలు, సలహాలను అందించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వహీదోద్దీన్, ఎస్సై కళ్యాణ్ ఉన్నారు. దహెగాం, పెంచికలపేట మండల కేంద్రాల్లోని పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ నితికా పంత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను, కేసుల పురోగతి, హాజరు రిజిస్టర్లను స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆమె ఎస్హెచ్ఓలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘీక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబందించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లాండ్ ఆర్డర్ విషయంలో రాత్రి పూట పర్యవేక్షణ, పెట్రోలింగ్ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు.

### మర్లపెల్లి గ్రామంలో విషాదం

## ఆర్మీ జవాన్ పూణేలో మృతి

**బోథ్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మర్లపెల్లి గ్రామా నికి చెందిన ఆర్మీ జవాన్ పూణేలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మర్లపెల్లి గ్రామానికి చెందిన కాసర్ల వెంకటేష్ అనే ఆర్మీ జవాన్ పూణేలో మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన ఆర్మీ జవాన్ కు భార్య, కుమారుడు ఉన్నట్లు గ్రామస్థుల ద్వారా తెలిసింది. గ్రామానికి చెందిన జవాన్ మృతి చెందడంతో మర్లపెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆర్మీ జవాన్ మృతికి గల సమాచారం తెలియాల్సి ఉంది.



### ఉట్నూర్ కోర్టులో న్యాయవాది

## ప్రభాకర్‌కు సన్మానం

**ఉట్నూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సెంట్రల్ గవర్నమెంట్ అడిషన్ స్టాడింగ్ కౌన్సిల్‌గా ఇటీవల ఎంపికైన సీనియర్ న్యాయవాది పెందూర్ ప్రభాకర్‌ను న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృత్తి రీత్యా సంపూర్ణ న్యాయ సేవలు అందించి న్యాయశాఖలో గుర్తింపు పొందాలని సీనియర్ న్యాయవాదులు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి ఉపాధ్యక్షుడు బానోత్ జగన్ నాయక్ ప్రధాన కార్యదర్శి బి. జైవంత్ రావు కోశాధికారి శ్రీనివాస్ న్యాయవాదులు జమీర్ ఖాన్ చింతల గిరి పవార్ వసంత్ రావు కుడెల్లి అశోక్ పంజాల చంద్రమౌళి నాతరి రాజు విశాల్ జాదవ్ మానల లక్ష్మీనారాయణ దుర్వ మహేష్ పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు మేలు



**భీమారం, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధికారి అత్తె సుధాకర్ సూచించారు. మంగళవారం భీమారం రైతు వేదికలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో రైతులనుద్దేశించి ఏఓ మాట్లాడారు. యాసంగిలో వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. యాసంగిలో మొక్కజొన్న, జొన్న,పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు పంటలకు అనుకూలమని, నీటి సౌకర్యం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా సాగు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

### భక్తుల భద్రత కోసం

## షీ టీమ్ డెకాయ్ ఆపరేషన్‌లు

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రధాన దేవాలయాల్లో మంగళవారం మహిళా భక్తుల భద్రత కోసం మంచిర్యాల షీ టీం సిబ్బంది ప్రత్యేక డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. అధిక సంఖ్యలో మహిళా భక్తులు, బాలికలు తరలివచ్చిన ఆలయాల వద్ద మహిళలపై వేధింపులను అరికట్టడానికి దేవాలయ పరిసరాలు, క్యూ లైన్లు, బస్ స్టాండ్లు, పార్కింగ్ స్థలాలు, షాపింగ్ ఏరియాల్లో సివిల్ డ్రెస్లో షి టీమ్ సిబ్బంది భక్తులతో కలిసిపోయి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. మహిళా భక్తులపై అసభ్యంగా ప్రవర్తించడం, ఫోన్‌లలో ఫోటోలు, వీడియోలు తీయడం, ఈవ్టీజింగ్ వంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. పబ్లిక్ ప్రదేశాల్లో స్వేచ్ఛగా తిరిగేల రక్షణ వాతావరణం కల్పించారు.



# ప్రజలకు చేరువయ్యాం.. నేరాలు తగ్గించాం

- శివంగి పోలీస్ అక్కతో మంచి గుర్తింపు
- ఆర్థిక నేరాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి
- నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల




**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పోలీస్ మీ పోలీస్ అనే లక్ష్యంతో 2025 సంవత్సరంలో నిర్మల్ జిల్లాలో పోలీస్ శాఖ అనేక విజయాలను సాధించి నేరలను తగ్గించడం జరిగిందని జిల్లా ఎస్పీ జారీక్షర్మిల వెల్లడించారు. మంగళవారం నిర్మల్ ఎస్పీ కార్యాలయంలో 2025 పోలీస్ వార్షిక నివేదికను విడుదల చేశారు. నిర్మల్ జిల్లాలో ప్రజలతో మమేకమై సమాజంలో శాంతి స్థాప న నేరాల తగ్గింపు మత్తు పదార్థాల నియంత్రణ ఆర్థిక నేరాలపై ఈ సంవత్సరం పోలీస్ శాఖ మంచి ఫలితాలను సాధించిందని తెలిపారు. జిల్లాలో మహిళా పోలీస్ దళంతో ఏర్పాటు చేసిన శివంగి టీం పోలీస్ అక్క మహిళలకు భద్రత ప్రయాణికులకు భరోసా కల్పించడం వల్ల ప్రజల్లో తమపై విశ్వాసం ఏర్పడి నేరాల నేతలకు ప్రజలు సహకరించారన్నారు. వరదలు వచ్చినప్పుడు శివంగి మహిళా దళం ఎంతో సాహసం చేసిందని గుర్తు చేశారు. జిల్లాలో 2.16 కోట్ల సెల్ఫోన్లను సాధించడం చేసుకొని బాధితులకు పంపిణీ చేయడం జరిగినది అన్నారు. సైబర్ నేరాల కింద 89 లక్షల రికవరీ చేయడం జరిగిందన్నారు. బాసరలో ఆత్మహత్యల నివారణకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టి వందమంది ప్రాణాలను కాపాడమన్నారు. 100 డయల్ కాల్ కు జిల్లాలో స్పందన ఏర్పడిందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం 41 62 కేసులు నమోదయాయని, 14 హత్యలు జరిగినట్టు ఎస్పీ వెల్లడించారు. జిల్లాలో 7908 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజ ల రక్షణ కోసం సేఫ్టీ డ్రైవింగ్ మైనర్ పిల్లలకు వాహనాల నియంత్రణ పై దృష్టి పెట్టినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టిన ప్రజలు స్వచ్ఛందంగా తమకు సహకరించడంతో శాంతి భద్రతల సమస్య ఎక్కడ రాలేదని గ్రామాల్లో సైతం పోలీస్ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీలు రాజేష్ మీనా ఉపేందర్ రెడ్డి పత్తిపాటి సాయికిరణ్ సిఐలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు విద్యార్థినులు



**ఆసిఫాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
బెంగళూరులో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి జూనియర్ బాలికల ఖోఖో పోటీలకు ఆసిఫాబాద్‌లోని గిరిజన క్రీడా పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థినులు ఎంపిక య్యారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన జంగు బాయి, నాగేశ్వరి, వైష్ణవి, శ్రీలత, సోనీ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింబరావు, వ్యాయా మ ఉపాధ్యాయుడు బండ మీనారెడ్డి తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణులను, శిక్షణ అందిస్తున్న ఖోఖో శిక్షకుడు వాసం తిరుమల్లు ఐటీ డీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ యువరాజ్ మర్మాట్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్. రమాదేవి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ ఉద్ధవ్, క్రీడల అధికారి షేక్, జీసీడీఓ శకుంతల, ఏటిడీఓ శివకృష్ణ, హెచ్డబ్ల్యూఓ సాయిబాబా, జంగు, శిక్షకులు అరవింద్, విద్యాసాగర్ క్రీడాకారిణులకు అభినందనలు తెలిపారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి






### రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**జన్నారం, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా మర్యాదపూర్వకంగా వ్య వహరిం చాలని, పోలీస్ వ్యవస్థ బాధితులకు అండగా ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ ఉద్యోగిపై ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం జన్నారం పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, సంబంధిత కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్కు సంబంధించిన పలు రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అలాగే సిబ్బంది ఎదు ర్కొంటున్న శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, సీఐ రమణమూర్తి, జన్నారం ఎస్ఐ అనూష తదితరులు పాల్గొన్నారు.



## రోబోటిక్స్‌తోనే భవిష్యత్తు

**కాగజ్‌నగర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
రోబోటిక్స్‌తోనే చక్కటి భవిష్యత్తు ఉంటుందని ఎస్పీఎం వైస్ ప్రెసిడెంట్ ఏకే మిశ్రా అన్నారు. కాగజ్‌నగర్ జవహార్ నవోదయా విద్యాలయంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన రోబోటిక్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించి, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. వర్తమానం కాలంలో ప్రతి రంగంలో పోటీ పెరుగుతుందన్నారు. రోబోటిక్స్‌తో పరిశ్రమలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రోబోల ఉపయోగం వ్యవసాయ రంగంలో, వైద్య చికిత్సల నిర్వహణకు విస్తృతంగా ఉపయోగం ఉంటుందన్నారు. మనుషులు చేయలేని పని క్లిష్టమైన పనులను కూడా రోబోలు సమర్థవంతంగా చేసే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ రోబోటిక్ వ్యవస్థ భవిష్యత్తులో చక్కటి ఉపయోగం ఉంటుందన్నారు. వీటిని దృష్టిలో పెటుకొని విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు ప్రశంసనీయంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేంద్ర నార్కడే, ప్రభుత్వ డిగ్రీకళాశాల ఉప ప్రధానాచార్యులు లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు జనార్ధన్, జవహార్ నవోదయ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాల్ కనికవర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా జవహార్ నవోదయ విద్యాలయంలో మంగళవారం విద్యార్థులు రోబోటిక్స్‌తో చక్కటి ప్రదర్శనలు చేశారు. భవిష్యత్తులో ఉపయోగపడే అంశాలను దృష్టిలో పెటుకొని వివిధ రోబోలను తయారు చేశారు. అస్మిత్, సంజూ అనే విద్యార్థులు డ్రైవర్ రహిత కారును ఆవిష్కరించారు. కేవలం చిన్నపాటి టార్చిలైట్ వెలుగు కారుపై పడగానే తనంతట తానే స్టాట్ అవుతుంది. వైర్‌లైస్ సిస్టం ద్వారా అనుసంధానం చేసుకుంటు ఎంత దూరమైన పోయేట్టు ఆవిష్కరించారు. అలాగే మనిష్, వర్మ చేసిన ప్రయోగం ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నపాటి చిటికె శబ్దం వేస్తే లైట్లు, వీధి దీపాలు, ఫ్యాన్లు ప్రారంభమయ్యేట్టు చేశారు. వీటితో పాటు వర్షం పడితే ధాన్యం తడువకుండా ముందస్తుగానే మోగే అలారం వ్యవస్థ, రోడ్డు సిగ్నల్ నిబంధనలను కంట్రోలు చేసే విధానం, మోటార్ పంపులు ఆన్‌ఆఫ్ చేసే విధానం ఆకట్టుకుంది.

























# ఇది రాజాసాబ్ టైమ్



"మన టైమ్ మొదలైంది.." అంటున్నారు కథానాయకుడు ప్రభాస్. ఇప్పుడాయన సంక్రాంతి బరిలో 'ది రాజాసాబ్' సినిమాతో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. మారుతి దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ది కుమార్ కథానాయికలు. సంజయ్ దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో సోమవారం ఈ చిత్ర కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. "నానమ్మ... నీకు ఈ ప్రపంచంలో అన్ని మర్చిపోయే రోగం ఉన్నా ఆయన్ని మాత్రం అస్సలు మర్చిపోలేవు" అంటూ ప్రభాస్ డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం చక్కటి హారర్ ఫాంటసీ విజువల్స్‌తో ఆసక్తి రేకెత్తిస్తూ సాగింది.గతంలో విడుదల చేసిన ట్రైలర్‌తో ఈ చిత్ర ప్రపంచాన్ని చూపించిన చిత్ర బృందం.. ఈ కొత్త ట్రైలర్‌తో కథేంటి? దాన్ని తెరపై ఎలా చూపించనున్నారు? అన్నది స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇదొక మయసభ లాంటి రాజమహల్‌లో జరిగే కథ. అది ఎన్నో ఏళ్లుగా సంజయ్ దత్ ఆత్మ ఆధీనంలో ఉంటుంది. ఆ పురాతన ప్యాలెస్‌లోని ఖజానా.. దాంట్లోని ప్రతి వస్తువు తన అతీత శక్తులతో హిప్నటైజ్ చేయబడి ఉంటుంది. ఆ సంపదనంతటినీ ఆ శక్తిమంతమైన ఆత్మ నుంచి విడిపించుకోవాలన్నా.. దానితో పోరాడాలన్నా వేరే ప్రపంచాన్ని సృష్టించుకుని పోరాడాల్సిందే. మరి ఆ దేవనగర సంస్థానం కోసం రాజాసాబ్ తన తాత ఆత్మతో ఎలాంటి పోరాటం చేశాడన్నది ఆసక్తికరం. ట్రైలర్‌లో కనిపించిన హారర్ షాట్స్.. ఫాంటసీ విజువల్స్.. యాక్షన్ సన్నివేశాలు అన్నీ సినిమాపై అంచనాలు పెంచేలా ఉన్నాయి. ఆఖర్లో ప్రభాస్ జోకర్ క్యారెక్టర్ గెటప్‌లో కనిపించడం ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రానికి తమన్ సంగీతమందించగా.. కార్తీక్ పళని ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# తెలుగు ఆడియన్స్ హ్యాపీ..!



టాలీవుడ్ లో ఛాన్స్ లు అందుకుని ఇక్కడ క్రేజ్ తో నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకున్న భామలంతా కూడా తెలుగు సినిమాల వల్ల తమకు జరిగిన మేలు మర్చిపోతుంటారు. తనలో టాలెంట్ ఉంది కాబట్టే వాళ్లు ఛాన్స్ ఇచ్చారంటూ కొందరు కాస్త అతి చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ టాలీవుడ్ వల్ల తన కెరీర్ టర్న్ తీసుకుందని చెబుతూ తెలుగు పరిశ్రమ మీద తన ప్రేమను చూపించింది మృణాల్ ఠాకూర్. హిందీలో సీరియల్స్ చేసి ఆ తర్వాత సినిమాల్లో అవకాశాలు అందుకుంది మృణాల్ ఠాకూర్.ఐతే తెలుగులో సీతారామం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ అమ్మడికి ఇక్కడ మంచి పాపులారిటీ వచ్చింది. బాలీవుడ్ లో తనతో లవ్ స్టోరీస్ తీయలేదు తనని కేవలం గ్లామర్ గానే చూపించారని అప్పట్లో ఒక ఇంటర్వ్యూలో చెప్పిన మృణాల్ ఠాకూర్ మరోసారి తెలుగు పరిశ్రమ మీద తన అభిమానాన్ని చెప్పింది. తెలుగు సినిమాల వల్లే తనకు గుర్తింపు వచ్చిందని వాటి వల్లే తన కెరీర్ మారిపోయిందని అంటుంది. బాలీవుడ్ మేకర్స్ ఏమైనా అనుకుంటారన్న డౌట్ లు ఏమి లేకుండా టాలీవుడ్ మీద మృణాల్ చూపిస్తున్న ఈ ప్రేమకు తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అవుతున్నారు.ఎంతోమంది ముంబై భామలు తెలుగులో స్టార్ క్రేజ్ వచ్చినా కూడా తెలుగు సినిమాలను, టాలీవుడ్ ని చిన్నచూపు చూసిన సందర్భాలు ఉన్నాయి. వాళ్ల కెరీర్ లో హిట్ సినిమాలు తెలుగులో ఉన్నా కూడా వాటిని వదిలేసి మిగతా భాషల్లో యావరేజ్ సినిమాల గురించి డిస్కషన్స్ పెట్టే వాళ్లు ఉన్నారు. కానీ వాళ్లందరికీ షాక్ ఇస్తూ మృణాల్ తెలుగు పరిశ్రమ మీద చేస్తున్న కామెంట్స్ తెలుగు ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్నాయి.తెలుగులో సీతారామం, హాయ్ నాన్న తో హిట్ అందుకున్న మృణాల్ నెక్స్ట్ వచ్చిన ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచింది. ప్రస్తుతం అడివి శేష్ డెకాయిట్ తో మార్చిలో రాబోతుంది అమ్మడు. ఈమధ్యనే రిలీజైన డెకాయిట్ టీజర్ చూస్తే కచ్చితంగా మృణాల్ ఠాకూర్ ఖాతాలో సూపర్ హిట్ పడేలా ఉంది.డెకాయిట్ తర్వాత కూడా రీసెంట్ గానే రెండు స్టోరీస్ దాదాపు ఓకే అయినట్టు తెలుస్తుంది. కథల ఎంపికలో మృణాల్ ఆచితూచి అడుగులు వేస్తుంది. ఐతే బాలీవుడ్ లో ఆమె ఇప్పటికీ ఒక మంచి లవ్ స్టోరీ కోసం ఎదురుచూస్తుండటం విశేషం. అక్కడ ఎందుకో మృణాల్ కి సరైన పాత్రలు రావట్లేదు. తెలుగులో ఆమె ప్రతిభ గుర్తించి స్టార్ ఛాన్స్ లు ఇస్తుండగా బాలీవుడ్ లో మాత్రం ఆమెను ఒక గ్లామర్ హీరోయిన్ గానే ప్రాజెక్ట్ చేస్తున్నారు. అందుకే మృణాల్ కూడా తెలుగు సినిమాల మీదే ఆసక్తి చూపిస్తుంది. రీసెంట్ గా మృణాల్ కి తమిళ పరిశ్రమ నుంచి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తుంది.

# మార్చిలో అల్లు శిరీష్ పెళ్లి



నటుడు అల్లు శిరీష్ కొత్త ఏడాది వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ ఏడాది అక్టోబరులో ఆయనకు.. తన ప్రియురాలు నయనికతో నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ జంట వచ్చే ఏడాది మార్చి 6న పెళ్లి పీటలెక్కనుంది. ఈమేరకు తమ పెళ్లి తేదీని శిరీష్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించి అల్లు అయాన్, అర్హాలతో కలిసి చేసిన ఓ సరదా రీల్‌తో ఆ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. అయితే వివాహ తేదీని ప్రకటించినప్పటికీ.. ఈ వేడుక ఎక్కడ జరుగుతుందన్నది స్పష్టత ఇవ్వలేదు. ఇక అల్లు అర్జున్ - స్నేహారెడ్డి వివాహం కూడా 2011లో మార్చి 6నే జరగడం విశేషం. ఇప్పుడదే తేదీకి శిరీష్ కూడా వివాహం చేసుకోనున్నారు.

# 'పెద్ది'లో అప్పలసూరి



'పెద్ది'గా సినీప్రియుల్ని పలకరించనున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. జగపతిబాబు ఇందులో అప్పలసూరి అనే కీలక పాత్రలో అలరించనున్నారు. సోమవారం ఆయన పాత్ర ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. అందులో తను మునుపెన్నడూ చూడని విభిన్నమైన లుక్‌లో ఆసక్తిరేకెత్తించేలా కనిపించారు. ఇక ఈ సినిమాలో బొమన్ ఇరానీ కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నారని.. ఇప్పటికే ఆయన చిత్రీకరణలో పాల్గొన్నారని.. దీంట్లో ప్రతి పాత్రా కథను నడిపించే ప్రధాన శక్తిగానే కనిపిస్తుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తుండగా.. ఆర్ రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు

# 'స్వయంభు'లో నిఖిల్ సరసన క్రేజీ హీరోయిన్!



అందాల తార ప్రీతి ముకుందన్ టాలీవుడ్‌లోకి 'ఓం భీమ్ బుష్' సినిమాతో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జలజ అనే పాత్రలో కనిపించిన ఆమె, గ్లామర్‌తో పాటు నటన పరంగా కూడా మంచి మార్కులే కొట్టేసింది. అయితే సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆమె ఖాతాలో హిట్ మాత్రం చేరలేదు. అయినప్పటికీ, తన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ప్రీతి, ఇండస్ట్రీలో అవకాశాల పరంగా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగుతోంది. ఆ తర్వాత కోలీవుడ్ వైపు అడుగులు వేసిన ప్రీతి ముకుందన్, అక్కడ 'స్టార్' అనే చిత్రంలో నటించింది. ఈ సినిమా ద్వారా తమిళ ప్రేక్షకులకు దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. అనంతరం టాలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కిన మంచు విష్ణు నటించిన మైథలాజికల్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'లో హీరోయిన్‌గా అవకాశం దక్కించుకుంది.భారీ బడ్జెట్, భారీ స్టార్ క్యాస్ట్‌తో రూపొందిన ఈ చిత్రం నుంచి పెద్ద స్థాయిలో అంచనాలు ఉండగా, విడుదల తర్వాత మాత్రం మిక్స్‌డ్ టాక్‌ను మాత్రమే సొంతం చేసుకుంది. దీంతో మరోసారి ప్రీతి ఖాతాలో కమర్షియల్ హిట్ పడలేదు. అయినా సరే, ప్రీతి ముకుందన్‌కు అవకాశాల పరంగా మాత్రం కొదవలేదు అనే చెప్పాలి. తెలుగు, తమిళంతో పాటు మలయాళ చిత్రాల్లోనూ ఆమెకు వరుస ఆఫర్లు వస్తుండటం ఇండస్ట్రీలో ఆమెకున్న డిమాండ్‌కు నిదర్శనం. ప్రస్తుతం ఆమె 'ఇదాయం మురళి' అనే చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలే నెలకొన్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా ప్రీతి ముకుందన్‌కు మరో బంపర్ ఛాన్స్ దక్కినట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. నిఖిల్ సిద్ధార్థ్ )హీరోగా నటిస్తున్న భారీ పీరియాడికల్–మైథలాజికల్ చిత్రం 'స్వయంభు'లో ఆమెను స్పెషల్ సాంగ్ కోసం మూవీ మేకర్స్ సంప్రదించారని సమాచారం.





### వార్డుల వారీగా ఓటరు జాబితా

# ప్రక్రియ వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ వలియత్ అలీలతో కలిసి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించి ఉండకుండా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా జాబితా తయారు చేసి జనవరి 1, 2026 నాడు అందించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల పనులను త్వరగా పూర్తి చేయాలని, వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా నిరంతరం ప్రతి నివాసానికి త్రాగునీరు అందించేందుకు ముందస్తు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇంటి

## నిర్మాణానికి భూమి పూజ

**బెజ్జూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి గ్రామపంచాయతీ దొడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ శంకర్ భూమి పూజ చేశారు. సురేఖ ఇంటి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొగవెల్లి సర్పంచ్ కోడప శంకర్ మాట్లాడుతూ... పేదోడి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కట్టుబడి ఉంటామని అన్నారు. అలాగే విడతలవారీగా ప్రతి ఒక్కరికి అర్హత కలిగిన అందరికీ కూడా ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలం సీతారాం, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నాయకులు దిగంబర్ ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి 1970 నుంచి విద్యార్థి ఉద్యమాలను నడిపి విజయాలు సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పవన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**వాంకిడి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బంబార గ్రామ సర్పంచ్ కృష్ణాజి అన్నారు. మంగళవారం బంబార గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టిన పనులను ఉప సర్పంచ్ జాడి సంతోష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదవారికి ఇంటిని నిర్మించి ఇవ్వాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లను అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈజీఎస్ పథకం ద్వారా దిశా మోడల్ పాఠశాలకు మంజూరైన నూతన వంటశాల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈజీఎస్ ఈసీ మోసిన్, ప్రభాకర్, దేవ్‌రావు, ఎఫ్ఎ రాము, సిబ్బంది ఉన్నారు.



# చెట్లు నరికేందుకు అనుమతి తప్పనిసరి

### తాళ్లపేట అటవీ క్షేత్రాధికారి సుష్మారావు



**జన్నారం, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

'వాల్టా' చట్టం ప్రకారం ప్రజలు తమ పొలాల్లో, ఇంటి పరిసర ప్రాంతాల్లో పెంచిన టేకు, వేప, తుమ్మ, జిట్రేగి, దిర్శినం, బిల్లుడు తదితర చెట్లను నరికివేయడానికి అటవీ శాఖ అనుమతి తప్పనిసరని తాళ్లపేట అటవీ క్షేత్రాధికారి సుష్మారావు అన్నారు. తాము పెంచుకున్న చెట్లపై పూర్తి అధికారం ఉందని భావించి, అటవీ శాఖ అనుమతి లేకుండా చెట్లు నరికినా లేదా తరలించినా చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ఎవరైనా తాము చెట్లను తొలగించాలంటే వాల్టా చట్టం ప్రకారం ఆన్‌లైన్ ద్వారా తమ భూమిలో తొలగించబోయే చెట్ల వివరాలు, సంఖ్య, వాటి వయస్సును నమోదు చేయాలని సుష్మారావు చెప్పారు. 'ఒక్కో చెట్టుకు రూ. 500 చొప్పున అటవీ శాఖ పేరుతో డిపాజిట్ చెయాలి. అన్ని అనుమతులు పొందిన తర్వాతే తొలగించిన కలపను ఎక్కడికైనా తరలించుకోవడానికి అవకాశం ఉంటుంది. చెట్లు తొలగించిన అనంతరం ఒక చెట్టుకు బదులుగా రెండు చెట్లు నాటి.. వాటిని మూడేళ్ల పాటు సంరక్షించాలి. అలా చేస్తే అటవీ శాఖ పరిశీలన అనంతరం చెల్లించిన అనుమతి డిపాజిట్ మొత్తాన్ని రైతుకు తిరిగి చెల్లిస్తాం. ఎవరైనా వాల్టా చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తూ.. అనుమతి లేకుండా చెట్లు నరికినా అక్రమంగా కలపను తరలించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా'మని సుష్మారావు హెచ్చరించారు.



## నేడు భైంసాలో పోలీసుల ప్రజావాణి

**ముథోల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

భైంసా పట్టణంలో పోలీసుల ప్రజావాణి బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఏఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఛత్రపతి శివాజీ విగ్రహా

## ప్రతిష్టాపనకు శంకుస్థాపన

**బెల్లంపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

చంద్రవెల్లి గ్రామంలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు మంగళవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ భూమి పూజ చేశారు. సర్పంచ్ శ్రీనివాస్, హిందూ ఉత్సవ సమితి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కట్టేవాడ నాగేష్, ఉపసర్పంచ్ రాజ్‌కుమార్, సోమేశ్వర దేవాలయ అధ్యక్షులు నాగేష్ గౌడ్ శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



# సోయా పంటను వెంటనే కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన అన్నదాత



**బోథ్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

సోయా పంటను వెంటనే కొనుగోలు చేయాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం రైతులు స్థానిక మార్కెట్ యార్డ్ నుండి ర్యాలీగా బయలుదేరి కోరమండల్ సమీపంలోని ప్రధాన రహదారి పై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన సోయాపంటని పూర్తిస్థాయిలో కొనుగోలు చేపట్టాలని రోజుల తరబడి మార్కెట్ యార్డులో ఉంటున్నామని అధిక వర్షపాతం వల్ల సోయలు రంగుమారాయని అన్నారు. నానిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చిన సోయలు కొనకపోతే మాకు చావే శరణ్యమని, మార్కెట్ కు తీసుకువచ్చిన సోయలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రెండో పంట పెట్టుబడికి డబ్బులు కూడా లేవని అంతేగాకుండా మా పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టలేకపోతున్నామని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పండించిన సోయా పంటను వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు ఆందోళన చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న తహశీల్దార్ సుభాష్ చంద్ర, సీఐ గురుస్వామి, ఎస్సై శ్రీ సాయి చేరుకొని రైతులతో మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. సోయా పంట కొనుగోలుపై స్పష్టమైన హామీ వచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని రైతులు దాదాపు నాలుగు గంటలకు పైగా ప్రధాన రహదారిపై బైటాయించారు. దీంతో రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. తహసీల్దార్ సుభాష్ చందర్ ఫోన్‌లో జాయింట్ కలెక్టర్ శ్యామల దేవితో మాట్లాడిన అనంతరం రైతులు కూడా జాయింట్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వారి బాధలను తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఫోన్ లో రైతులకు మీ సమస్యను పరిష్కరింప చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. రైతులకు మద్దతుగా రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై రవాణా శాఖ దృష్టి సారించాలి





- సమష్టి కృషితో మాదకద్రవ్యాలను నిర్మూలించవచ్చు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

రహదారి భద్రతపై రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించాలనీ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన రహదారి భద్రతా, మాదక ద్రవ్యాల నిర్మూలన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీసు శాఖ సమన్వయంతో తనిఖీలు నిర్వహించి ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి రంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరిమితికి మించి లోడుతో వెళ్తున్న వాహనాలపై, నిబంధనలు పాటించని విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రోడ్ సేఫ్టీ మంత్-2026లో హెల్మెట్ ర్యాలీ, ఆటో రిక్షా ర్యాలీ, వైద్య శిబిరాల వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత జిల్లాగా మార్చడానికి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పంజాబ్ చౌక్ సమీపంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వెంటనే ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పోలీస్ శాఖ గుర్తించిన ప్రమాదకర ప్రాంతాలను మరమ్మత్తులు, భద్రత చర్యలు చేపట్టాలని సుమారు రూ. 33.00 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో మంకాపూర్ వద్ద , గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో హర్కాపూర్ వద్ద, గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లి శివారులో, గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో ఇంద్రవెల్లిలోని ప్రభుద్దనగర్ వద్ద, గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో పులిమడుగు వద్ద, ఉట్నూర్ - ఇంద్రవెల్లి రోడ్డులో పోచమ్మ గుడి వద్ద, గుడిహత్నూర్ - ఉట్నూర్ రోడ్డులో శంకర్ గూడ వద్ద, పాత ఎన్‌హెచ్-7 (వయా వాంకిడి) మహబూబ్ ఘాట్ సెక్షన్ వద్ద, ఆదిలాబాద్ - తలాయిగూడ రోడ్డులో హస్నాపూర్ గ్రామం వద్ద బ్లాక్ స్పాట్‌లను గుర్తించడం జరిగిందన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, జాతీయ రహదారి వెంబడి భీంసరి, చాందా-టి తదితర ప్రాంతాల్లోని దాబాల వద్ద లారీలు, ఇతర వాహనాలు రోడ్డుపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్‌ఏఐ, దాబాల యజమానులతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో లేదా 'ట్రక్ లే బై'లలో మాత్రమే నిలిపేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలనపై జిల్లా కలెక్టర్ సమీకిస్తూ, సమిష్టి కృషితో జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలించవచ్చని అన్నారు. ప్రతి కళాశాలలో పోలీసు, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపకులతో ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా మాదకద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి-అడిక్షన్ సెంటర్లలో చేర్పించి చికిత్స అందించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గంజాయి పండించిన, వాడిన చట్టపరమైన కేసులు నమోదు చేపట్టడం జరుగుతుం దని, దళారుల మాయమాటలు నమ్మి గంజాయి పండించవద్దన్నారు. గంజాయి పండించడం ద్వారా ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని, జిల్లా నందు గంజాయి నిర్మూలనకై పటిష్టమైన నిఘా వ్యవస్థ అమలులో ఉందని, గంజాయి రవాణాకు పాల్పడినట్లయితే చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. 18 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు మద్యం షాపులను నందు మద్యాన్ని, మెడికల్ షాపు నందు ప్రిస్క్రిప్షన్ లేకుండా నిషేధిత డ్రగ్స్ అందించకుండా చర్యలను తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, మున్సిపల్, రవాణా, పోలీస్, విద్యా, వైద్యం, వ్యవసాయ, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన



- ప్రతీ గింజనూ ప్రభుత్వం కొనాల్సిందే
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసిని రెడ్డి
- మార్కెట్ యార్డు ఎదుట రైతుల ధర్నా
- రోడ్డుపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- రైతు పోరుకు ప్రతిపక్షాలత మద్దతు
- దిగివచ్చిన మార్కెటింగ్ శాఖ యంత్రాంగం

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతుల ఆందోళనలు రోజురోజుకు ఉధృతం అవుతున్నాయి. తాజాగా సోయాబీన్ పంటను కొనుగోలు చేయాలంటూ ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్ నుండి రైతుల ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ గేటు ముందు బైఠాయించి నిరసన తెలిపారు. పత్తి వాహనాలు మార్కెట్ యార్డులోనికి వెళ్లకుండా రైతులు అడ్డుకున్నారు. రైతుల ఆందోళనతో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. కాగా, ప్రభుత్వ తీరుకు నిరసనగా నిన్న జిల్లా బేల మార్కెట్ యార్డులో మోకాళ్లపై కూర్చొని రైతులు వినూత్న నిరసన చేపట్టారు. 15 రోజులుగా పంట అమ్మడానికి రైతులు పడిగాపులు కాయగా.. మార్క్ ఫెడ్ అధికారులు ఇటీవల కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన పంటను అధికారులు నా పేఢ్ గోదాములకు తరలించగా అక్కడ అధికారులు పంటను తిరస్కరించారు. దీంతో రైతులు తమ పంటను తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నామాత్రంగా కొనుగోళ్లు చేస్తుందని, నిబంధనల పేరుతో రైతులను వేధింపులకు గురిచేస్తుందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోయాబీన్ పంటను కొనుగోలు చేయాలంటూ ఆందోళనలు చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు పంటను విక్రయించి నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. యాసంగి పెట్టుబడుల కోసం తాము ప్రైవేట్ వ్యాపారులకు పంటను విక్రయిస్తున్నట్లు రైతులు తెలిపారు.



## వివేకానంద పాఠశాలలో
# అట్టహాసంగా ఫుడ్ ఫెస్టివల్

**జన్నారం, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం కలమడుగు స్థానిక వివేకానంద పాఠశాల ప్రాంగణం రంగురంగుల వంటకాలు, నోరూరించే సువాసనలతో సందడిగా మారింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి మరియు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడానికి పాఠశాల యాజమాన్యం శనివారం 'ఫుడ్ ఫెస్టివల్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. సందడిగా మారిన పాఠశాల ప్రాంగణం ఈ కార్యక్రమంలో ప్రాథమిక తరగతి నుండి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల నుండి రకరకాల సంప్రదాయ, ఆధునిక వంటకాలను స్వయంగా తయారు చేసుకుని వచ్చి ప్రదర్శించారు. వంటకాల వైవిధ్యం ప్రదర్శనలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ వంటకాలు పులిహోర, చక్రపొంగలి, గారెలు, వివిధ రకాల పిండివంటలు. ఆరోగ్యకరమైన ఆహారం చిరుధాన్యాలతో రాగి ముద్దలు, జొన్న రొట్టెలు, మొలకెత్తిన విత్తనాలు, ఫ్రూట్ సలాడ్స్ అతిథుల ప్రశంసలు అందుకున్నాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ గౌడ్, విద్యావేత్త శ్రీనివాస్ యాదవ్‌లు మాట్లాడుతూ "వంట చేయడం అనేది ఒక కళ మాత్రమే కాదు, అది విద్యార్థుల్లో క్రమశిక్షణను, పెంపొందిస్తుంది. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులు తెలుసుకోవాలి అని పేర్కొన్నారు. వంటకాలను రుచి చూసి, వారి ప్రతిభను అభి నందించారు. ముగింపులో ఉత్తమ వంటకాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



# ఆకట్టుకున్న గ్రీన్ కోర్ ఎగ్జిబిషన్

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో మంగళవారం జాతీయ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో 'వేస్ట్ టు వెల్త్' అనే అంశంపై నిర్వహించిన ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకుంది. ఈ ఎగ్జిబిషన్ కు వివిధ పాఠశాల నుంచి దాదాపు 36 ఎగ్జిబిట్స్ రాగా ఎన్జీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ విద్యాసాగర్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించి విజేతలను ప్రకటించారు. మొదటి విజేతగా మంచిర్యాల జడ్పీహెచ్ఎస్ (బాలికలు), చెన్నూర్ కేజీబీవీ రెండవ, బెల్లంపల్లి కేజీబీవీ మూడవ విజేతగా నిలిచారు. జిల్లా విద్యాధికారి యాదయ్య విజేతలకు బహుమతులు అందజేశారు.

# పాత్రికేయులకు న్యాయం జరిగేలా చూస్తా

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ పాత్రికేయులు చేస్తున్న మంగళవారం నాటికి 8 రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్మల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌ను కలిసి నిర్మల్ జిల్లా కేంద్రంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఇళ్ల స్థలాల కేటాయిం పు విషయంలో కలెక్టర్ ప్రభుత్వ పాలసీని వివరించి తప్పకుండా తన వంతు సహకారం అందించేందుకు కృషి చేస్తారని ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చే పాత్రికేయు లు అంటే తమకు ఎంతో గౌరవం అని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లాలో కమిటీని ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాల కేటాయింపుపై చర్చించడం జరుగుతుందని పాత్రికేయులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీధర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

■ ప్రభాత సమాచారం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారింది. ప్రతీ పనికి ఓ రేటు కట్టి మరీ పైసలు వసూలు చేస్తున్నారు. కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా పని కావడం లేదు. దీంతో కొందరు పైసలు ఇస్తూ పనులు చేయించుకుంటుండగా.. మరీ కొందరు రాజకీయ పలుకుబడితో పనులు చేయించుకుంటున్నారు. కార్యాలయంలో పని చేసే ఓ ఉన్నతాధికారి బహిరంగంగానే డబ్బులు వసూలు చేస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఇటీవల పట్టణంలోని టేకులబస్తీకి చెందిన ఓ మహిళ ఇంటి నెంబర్ వివరాల కోసం వెళితే డబ్బులు ఇవ్వనిదే పనికాదని, లేదంటే పెద్ద సార్ వద్దకు వెళ్లండి చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు కావాల్సిన పనులు చేయాలి. ఇందుకోసం సర్కారు వారికి జీతాలు చెల్లిస్తున్నది. అవినీతికి అలవాటు పడిన అధికారులు లంచాల పేరిట సామాన్యులను వేధిస్తున్నారు. పైసలు ఇవ్వనిదే పని చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సాధారణంగా పనిని బట్టి మూడు, ఐదు, ఏడు, 15 రోజుల్లో పనులు పూర్తి చేయాలి. కాగా.. అధికారులకు చేయి తడపనిదే బెల్లంపల్లి మున్సిపాలిటీలో పనులు జరగడం లేదని.. ఏసీబీ అధికారులు దృష్టి సారిస్తే అవినీతి అధికారుల బండారం బయటపడుతుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.






# పనికో రేటు.. అవినీతి రూటు..!

- ■ లంచాలకు కేరాఫ్‌గా బెల్లంపల్లి మున్సిపాలిటీ
- ■ బెల్లంపల్లి మున్సిపాలిటీలో బహిరంగ వసూళ్లు
- ■ ఇంటి నంబర్ కావాలంటే వారి చేయి తడపాల్సిందే..
- ■ పైసలిస్తేనే పని ■ పట్టణ ప్రజలను పట్టిపీడిస్తున్న అధికారులు
- ■ వరుస ఘటనలు జరుగుతున్న మారని తీరు
- ■ పట్టించుకోని ఉన్నతాధికారులు ■ మధ్యవర్తులతో బేరాసారాలు
- ■ బెల్లంపల్లి మున్సిపాలిటీపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని పట్టణ వాసుల వేడుకోలు

ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిన సేవలకు బెల్లంపల్లి మున్సిపాలిటీ అధికారులు ధర కడుతున్నారు. ఇంటి నంబర్ కావాలంటే చట్టపరమైన ఫీజులు సరిపోవడం లేదని, తప్పనిసరిగా 'ఆఫీస్ ఖర్చులు' ఇవ్వాల్సిందేనని అధికారులు బహిరంగంగానే డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కొత్త ఇళ్లకు, పాత ఇళ్ల విభజనకు నంబర్ ఇవ్వాలంటే దరఖాస్తుదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ, డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందన్న పరిస్థితి నెలకొంది. లంచం ఇవ్వని వారి ఫైళ్లకు అడ్డంకులు, అభ్యంతరాలు, ఆలస్యాలు సర్వసాధారణంగా మారాయి. ఇటీవల బెల్లంపల్లి టేకులబస్తీలో ఒక ఇంటి నంబర్ ఎంక్వయిరీకి వెళ్లిన ఒక మునిసిపల్ అధికారి ఆఫీస్ ఖర్చులు ఇవ్వండి .. "ఇది మా చేతుల్లో లేదు", "పై వరకు ఇవ్వాలి", "ఇంత ఇవ్వకపోతే నంబర్ రాదు" అంటూ అధికారి బహిరంగంగా అడగడం ప్రజల్లో చర్చ నీయ అంశం అయింది డబ్బులు లేవని సదరు మహిళా సమాధానం ఇవ్వగ ఆఫీస్ ఖర్చులు ఇవ్వకపోతే పని కాదని సార్‌ని కలవండి. లేదా లీడర్‌కి కలవండి అని మున్సిపల్ అధికారి బహిరంగంగా అడగడం చెప్పడం శోచనీయం. ఈ వ్యవహారం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతికి నిదర్శనమని ప్రజలు బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రజాసేవగా ఉండాల్సిన మున్సిపల్ కార్యాలయం లంచాల అడ్డాగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ స్పందించి బెల్లంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న ఈ లంచాల దందాపై విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లంచాలు అడిగే అధికారులపై చర్యలు తీసుకుని, ఇంటి నంబర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా అమలు చేయాలని కోరుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్న ఈ 'ఆఫీస్ ఖర్చుల' సంస్కృతికి చెక్ పెట్టకపోతే, ప్రజాఆగ్రహం పెరిగే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ అధికారి చెప్పిన సార్ ఎవరు లీడర్ ఎవరన్నది చర్చనీయాంశంగా మారింది.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**డిసెంబర్ 31 సాయంత్రం నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు - డీజేలకు అనుమతి లేదు**

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచి నూతన సంవత్సరం సందర్భంగా జిల్లావ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్ వంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడిపితే వారిపై మాత్రమే కాకుండా వారి తల్లి దండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్లపై కేక్ కటింగ్ చేయడం, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్‌లు నిర్వహించడం చట్టప్రకారం నేరమని, అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా బహిరంగ ప్రోగ్రాములు, ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు నిర్వహించరాదని హెచ్చరించారు. సౌండ్ బాక్స్‌లు, మైక్ సిస్టంలతో కార్యక్రమాలు నిర్వహించాలంటే తప్పనిసరిగా పోలీస్ అనుమతులు తీసుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టిందని వెల్లడించా రు. నూతన సంవత్సర శుభాకాంక్షలు పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేక్ లిం కులు పంపి మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువతతో పాటు ప్రజలంతా పోలీసుల సూచనలు పాటిస్తూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా నూతన సంవత్స రం వేడుకలను బాధ్యతాయుతంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పొగమంచు కారణంగా వాహనదారుల ఇక్కట్లు

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో వారంలో రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపో యాయి. ముఖ్యంగా పల్లెల్లో చలి విజృంభిస్తోంది. క్ర మేపీ తగ్గుతున్న ఉష్ణోగ్రతల కారణంగా జనం వణికి పోతున్నారు. ఈ యేడు ఇప్పటి వరకు లేని విధంగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో మరింతగా చలి రికార్డు స్థాయిలో పెరుగుతుండటంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలం టేనే ప్రజలు జంకుతున్నారు. ముఖ్యంగా రాత్రుళ్లు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా చలి ప్రభావం ఉండటంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. విపరీతమైన చలికి తోడు పొగమంచు కారణంగా వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున రోడ్లన్నీ మంచుతో కప్పబడి ఉండ టంతో ఉదయం సమయంలో కూడా లైట్ల వెలుతురులో వాహనాలను నడపాల్సి వస్తోంది. ముఖ్యంగా ఏజె న్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతుం డటంతో ఆయా ఏరియాల్లో చలి తీవ్రత అధికంగా ఉం టోంది. రాత్రి వేళల్లో అధికంగా కురుస్తున్న మంచు కారణంగా చలికి వణికి పోవలసిన పరిస్థితులు నెల కొన్నాయి. ఉదయం ఏడున్నర గంటలు దాటితే తప్ప....సూర్యుడు ఉదయించడం లేదు. గణనీయంగా తగ్గిన ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్రమైన జలుబు, దగ్గు, జ్వరాల బారిన పడుతున్నా రు. అతిశీతల వాతావరణంతో వైరస్‌లు విజృంభిస్తున్నాయి.

## వరికొయ్యలు కాల్చితే ముప్పే

**ఆసిఫాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో యాసంగి సీజన్ పనులు ప్రారంభమవుతు న్న వేళ రైతన్నలు వానాకాలంలో కోసిన వరి పంట పొలాల్లో కొయ్యలను కాల్చి వేస్తున్నారు. వచ్చే సీజన్ కోసం నేలను సిద్ధం చేస్తున్నారు అన్నదాతలు. వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. జిల్లాలో వరి సాగు చేసే మండలాలలో ఎక్కడ చూసినా పంట పొలాల్లో మాడిన మసి కొయ్యలే కనిపిస్తున్నాయి. కొయ్యలను కాల్చడం ద్వారా వెలువడే పొగతో వాతవరణ కాలుష్యంతో పాటు భూసారం దెబ్బతింటుంది. .పంటలకు అవసరమైన సూక్ష్మ పోషకాలు నశిస్తాయి.పొలాల్లో మిగిలిన వరి కొయ్యలను దున్నాలంటే సమయం పడుతుం దని, ఖర్చు అవుతుందని చాలా మంది తగలబెడుతున్నారు. ఒక్కసారి అగ్గి రాజేస్తె చాలు గంటలో కాలిపోతుందని భావిస్తున్నా రు. దీని వల్ల అధికంగా నష్టాలు వచ్చే అవకాశం ఉం దని ఎట్టి పరిస్థితుల్లోనూ వరి కొయ్యలను తగలబెట్టోదని రైతులకు వ్యవసాయధి కారులు సూచిస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్ర యోజనం ఉండదని వ్యవసాయాధికారులు చెబుతు న్నారు. కాల్చడం ద్వారా విపరితమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది. పంట లకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, రైతు మిత్ర పురుగులు, ఖనిజ లవణాలు నశిస్తాయి. దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. శ్వాస కోస సమస్యలు తలె త్తుతాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. వరి కొయ్యలు నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతం పెరిగి దిగుబడులు 10 శాతం పెరిగే అవకాశం ఉంది.



# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు

- నాగోబా జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే చారిత్రక కేస్లాపూర్ నాగోబా జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని నాగోబా దేవాలయం దర్బార్ సమావేశ మందిరంలో జాతర ముందస్తు ఏర్పాట్లపై ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే జనవరి 18న మహా పూజతో జాతర ప్రారంభమవుతుందని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు మహారాష్ట్ర నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తారని అంచనా వేస్తూ, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. తదుపరి సమీక్షా సమావేశంలోగా ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో హైమాస్ట్ విద్యుత్ దీపాలు అమర్చాలని, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, అత్యవసర వసతులకు సంబంధించిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, నాగోబా జాతరకు వచ్చే గిరిజనులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామన్నారు. మన రాష్ట్రంతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా వస్తున్నందున ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బారికేడ్లు, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మట్ మాట్లాడుతూ ముత్నూరు, హీర్యాపూర్ తదితర రహదారులను సరిచేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు కలెక్టర్, ఎస్పీ, పీఓలు నాగోబా ఆలయంలో ప్రతిమను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర ప్రాంగణం, దర్బార్, కోనేరు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, శిక్షణ ఐపీఎస్ రాహుల్ పంత్, ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకం పేరు మార్చవద్దు

**దండేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు డిమాండ్ చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు మంగళవారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఉపాధి కూలీలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ డీసీసీ సురేఖ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత తప్పదన్నారు. మహాత్మా గాంధీ పేరు  ఉపాధి పథకం నుంచి తీసేస్తే దేశ వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం ఇచ్చినట్టుగా కేంద్ర ప్రభుత్వం 99 శాతం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కిషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖ





# సమన్వయంతో అభివృద్ధికి కృషి

**కాసిపేట, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. కాసిపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచులను శాలువాలతో సత్కరించారు. ముందుగా ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ సునీల్ కుమార్ దేశ్ పాండే, ఎంపీవో శేఖ్ సఫ్దర్ ఆలీలు సర్పంచులకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సర్పంచులకు సన్మానం చేశారు. సర్పంచులు కొండాపూర్ ఒల్లెపు శైలజ, కోనూర్ పీఠం మల్లేష్, పల్లంగూడ దుస్స విజయ, తాటిగూడ మడావి వెంకటేష్, మద్దిమాడ ఆడె దివ్య, కాసిపేట బదావత్ నీలా, ముత్యంపల్లి చాకటి సుగుణ, లంబాడితండా (కే) బోడ బలరాం, దేవాపూర్ సిడం రాందాస్, పెద్దనపల్లి కల్వల శరత్, కోమటిచేను జాడి మాణిక్య, చిన్న ధర్మారం భూక్య స్వప్న, బుగ్గగూడెం నవనందుల పుష్పలత, వెంకటాపూర్ పెంద్రం శంకర్, గట్రావ్ పల్లి ఆత్రం జంగు బాయి, సోనాపూర్ ఆర్క మహేందర్, లంబాడితండా(డీ) బానోత్ సహస్ర, ధర్మారావుపేట జుగునాక రాధ, మల్కెపల్లి కోట్నాక రఘు, రొట్టెపల్లి ఆత్రం కళావతి, సోమగూడెం(కే) కున్సోత్ చైతన్యలను సన్మానించారు. అధికారులు, సర్పంచులు సమన్వయంతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామని అధికారులు, సర్పంచులు పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీవో షేక్ సఫ్దర్ అలీకి సర్పంచులు, కార్యదర్శులు శాలవాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ సునీల్ కుమార్ దేశ్ పాండే, ఎంపీవో శేఖ్ సఫ్టర్ అలీ, సూపరిడెండింట్ లక్ష్మయ్య, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, ఏవో చల్ల ప్రభాకర్, పీఆర్ ఏఈ జగన్, ఏపీఎం పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో బదిలీల జాతర

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

పోలీస్ శాఖలో బదిలీల మొదలైంది. రానున్న మున్సిపల్, జెడ్పీ టీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యం రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియ చేపట్టింది. రామగుండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఏడుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ మంగళవారం కాళేశ్వరం మల్టీజోన్-1 డీఐజీ చంద్రశేఖర్ రెడ్డి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా బదిలీ ఉత్తర్వులను సంబంధిత బదిలీ అధికారులకు అందజేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ బదిలీపై రామగుండం అటాచ్ సీసీఆర్‌బీ వెళ్తున్నారు. సీసీసీ నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు కూడా రామగుండం అటాచ్డ్‌గా బదిలీ అయ్యారు. వీరితో పాటు తాండూరు, హాజీపూర్ ఎస్ఐలు బదిలీ అవడంతో మొత్తం నలుగురు బదిలీ అయ్యారు.

# వినియోగదారులకు నిరంతర విద్యుత్

## ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్ - ఆదిలాబాద్ సూపెరింటెండింగ్ ఇంజనీర్



**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని ఆదిలాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శేషారావు  తెలిపారు.  ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గానీ, అత్యవసర మరమ్మతులు చేపట్టినప్పుడు గానీ విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'ఇంటర్ లింక్ లైన్' వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్‌కు, ఒక 33 లైన్ నుండి మరొక 33 లైన్‌కు అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని ఎస్.ఈ. తెలిపారు. ఇప్పటి వరకు  ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ అంతరాయ  సమయం తగ్గిందని చెప్పారు. ఆదిలాబాద్ సర్కిల్ పరిధిలోని మొత్తం 51 33/11కేవీ సబ్ స్టేషన్లకు, 33కేవీ లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చాలావరకు ఇప్పటికే పూర్తి చేశామని ఆయన చెప్పారు. మిగిలిన  ఇంటర్లింకింగ్ లైన్‌లు, సబ్‌స్టేషన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని, దానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు.  భవిషత్తులో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్‌కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# అభ్యర్థుల సౌకర్యార్థం టెట్ పరీక్షకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

జనవరి 3వ తేదీ రోజు టెట్ పరీక్షల కొరకు అభ్యర్థుల కోరిక మేరకు ఖమ్మం, సత్తుపల్లి లకు ప్రత్యేక సూపర్ లక్సరి బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ కే.పందరి తెలిపారు. ఈ బస్సు 3 జనవరి రోజు రాత్రి 9 గంటలకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలుదేరి 4వ తేదీ ఉదయం 6 గంటలకు ఖమ్మం చేరుకుంటుంది. అదే విధంగా 4వ తేదీ రోజు సాయంత్రం 6 గంటలకు ఖమ్మం నుండి బయలు దేరి రాత్రి 12 గంటలకు నిర్మల్ చేరుకుంటుంది. అదే విధంగా అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో ఉంటే సత్తుపల్లికి కూడా బస్ సౌకర్యం కలిపిస్తామని డిపోమేనేజర్ తెలిపారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగ పరచుకోవాలని, మరిన్ని వివరాలకొరకు 7382842394లో సంప్రదించాలని కోరారు.

# వార్డుల వారీగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**వీడియోకాన్ఫరెన్సులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**మంచిర్యాల, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలోని మున్సిపాలిటీ లలో వార్డుల వారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలోని వార్డులలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం అందించిన ఓటర్ల జాబితాను టిఈలో అందుబాటులో ఉంచడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు జాబితా ఉంటుందని, మున్సిపల్ కమిషనర్లు



తమ వివరాలతో లాగిన్ తీసుకొని వారికి సంబంధించిన మున్సిపల్ ఓటర్లను వార్డుల వారి మ్యాపింగ్ చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ చేపట్టాలని, ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత నోడల్ అధికారి ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**పద్మల్పూరీ కాకోబాయి ఆలయంలో**

## జంగోలింగో దీక్ష పూజలు

**దండేపల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** దండేపల్లి మండలంలోని గుడి రేవు పద్మల్ పురీకా కొబాయి ఆలయంలో జంగలింగో దీక్ష మహా పూజలు మంగళవారం నిర్వహించారు. పద్మల్ పూరి కాకో దేవస్థానం యందు పవిత్ర పుష్యమాశ గోందు ధర్మ జంగోలింగో దీక్ష మహా పూజలు ఆదివాసి ప్రజలందరూ సుఖ క్షేమంగా ఉండాలని పాడిపంటలు పండాలని ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జంగోలింగో దీక్షా పీఠాధిపతి కుమ్రం భగవంత్ రావు పటేల్, శక్తి బాబా కినక బారికరావు స్వామిఘన్ సంస్థ అధ్యక్షులు ఆత్రం రఘునాథ్,ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చైనా మాంజా తగిలి**

## యువకుడికి గాయాలు.!

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** ప్రమాదవశాత్తు చైనా మాంజా తగలడంతో ఓ యువకుడు గాయపడ్డాడు. పోలీసుల వివరాలు ప్రకారం.. బేలాకు చెందిన కార్పెంటర్ దేవాజీ పని నిమిత్తం ఆదిలాబాద్‌కు వచ్చాడు. ఈ క్రమంలో బైక్‌పై వెళుండగా పట్టణంలోని శాంతినగర్ ఈవీఎం గోదాం సమీపంలోని చెట్టుపై వేలాడుతున్న చైనా మాంజా గొంతుకు తగలడంతో ఆయనకు గాయమైంది.

## పేకాడుతున్న ఎనిమిదిమందిపై కేసు

**గుడిహత్నూర్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** మండలంలోని శంభుగూడ పంచాయతీ పరిధి మామిడిగూడ సమీపంలోని చింతచెట్టు కింద పేకాడుతున్న ఏడుగురిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు మఫ్టీలో సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. పేకాడుతున్న ఎనిమిదిమందిలో 7గురిని అరెస్ట్ చేయగా ఒకరు పరారైనట్లు తెలిపారు.

# ప్రైవేట్ బడి నుంచి విద్యార్థి కిడ్నాప్

**మహారాష్ట్రలో ప్రత్యక్షం - యాజమాన్యంపై కేసు**

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల నుంచి విద్యార్థి కిడ్నాపయ్యాడు. వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, విద్యార్థి తల్లి దండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా వెంకం పోచంపల్లి గ్రామానికి చెందిన పెందూర్ మాణిక్ రావు తన కు మారుడిని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఆదిలాబాద్ లోని శ్రీరాంరెడ్డి పాఠశాలలో ఆరోతరగతిలో చేర్పించాడు. ఈనెల 20న మధ్యాహ్నం తన ఆరోగ్యం బాగాలేదని విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేశాడు. ఆ ఫోన్ జంప్ కావడంతో వేరొకరికి వెళ్లింది. అ వతలి వ్యక్తి గోండి భాషలో మాట్లాడి విద్యార్థికి బాబాయి అవుతానని చెప్పాడు. సాయంత్రం స్కూల్‌కు వచ్చి తీసుకెళ్తానని, బ్యాగ్ రెడీ ఉంచుకోవాలని తెలిపాడు. నింది తుడు సాయంత్రం 6గంటలకు పాఠశాలకు వచ్చాడు. గోండి భాషలో మాట్లాడి నాన్నరమ్మన్నాడని చెప్పి వాహనంలో ఎక్కించుకున్నాడు. పాఠశాల నుంచి మావల బైపాస్ మీదుగా మహారాష్ట్ర వైపు తీసుకెళ్లాడు. ఆ సమయంలో విద్యార్థికి జామకాయలు, బ్రెడ్, ఖర్జూర పండ్లు ఇవ్వగా వాటిని తిని అతడు మత్తులోకి జారుకున్నాడు. ఐదురోజుల పాటు ఓ ఇంట్లోని చీకటి గదిలో బంధించి ఆ తర్వాత మహారాష్ట్రలోని వదోలిలో వదిలిపెట్టాడు. పోలీసులకు ఆ విద్యార్థి కనిపించడంతో ఫోన్ ద్వారా తల్లి దండ్రులకు సమాచారం ఇచ్చారు. ఈనెల 29న ఉదయం 10 గంటలకు కుటుంబీకులకు సమాచారం అందించగా, అక్కడికి వెళ్లి బాలల సంరక్షణ కేంద్రం నుంచి విద్యార్థిని తీసుకువచ్చారు. కాగా, విద్యార్థి పాఠశాల నుంచి బయటికి వెళ్లిన సమయంలో రికార్డులో ఎలాంటి ఔట్‌పాస్ వివరాలు నమోదు చేయలేదని కుటుంబ సభ్యులు ఆరోపించారు. కిడ్నాప్‌పైన విషయం ఇటు తల్లిదండ్రులు, అటు పాఠశాల యాజమాన్యానికి తెలియకపోవడం గమనార్హం. సోమవారం కుమారుడిని తీసుకురాగా, మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాఠ శాల యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

# ఆర్జీయూకేటీలో అవగాహన సదస్సు

**ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహణ**

**ముథోల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)లో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ) కరీంనగర్ విస్తరణ కేంద్రం సంయుక్తంగా 'క్రాఫ్టింగ్ ది ఎంటర్‌ప్రెస్యూర్‌షిప్ మైండ్‌సెట్' అనే అంశంతో అవగాహన సదసున మంగళవారం నిర్వహించాయి. భారత ప్రభుత్వ ఎంఎస్ఎస్ఈ మంత్రిత్వ శాఖ, డెవలప్‌మెంట్ కమిషనర్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్వయం ఉపాధి, ఆవిష్కరణలు, వ్యాపార ఆలోచనలపై దృష్టి సారించింది. నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఎంఎస్ఎంఈ వ్యవస్థ, స్టార్టప్లకు అందే నిధులు, ఇంక్యుబే షన్ సౌకర్యాలు, సాంకేతిక సహాయం, మార్కెట్ అవకాశాల గురించి వివరించారు. పోటీతత్వ ప్రపంచంలో విజయం కోసం రిస్క్ తీసుకోవడం, నైపుణ్యాలు పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్యోగ శోధకుల నుంచి ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని తెలిపారు. 'మేక్ ఇన్ ఇం డియా', 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాలకు అనుగుణంగా వ్యవస్థాపకతను అవలంభించాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు. ఓఎస్డీ ప్రొఫెస్ మురళీ దర్శన్ మాట్లాడుతూ విద్యా-పరిశ్రమల మధ్య అంతరాన్ని తణు పెట్టడంలో ఇటువంటి సహకారాలు కీలకమని ఉద్ఘాటిం చారు. సంస్థ స్థాపన, మూలధన సేకరణ, పారిశ్రామిక అనుభవాలపై దృష్టి సారించాలన్నారు. అసోసియేట్ డీన్ (ఇంజనీరింగ్) డాక్టర్ కె. మహేశ్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ విఠల్ (అసోసియేట్ డీన్, సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్), శేఖర్ (అసోసియేట్ డీన్, అకడమిక్స్), చరణ్ రెడ్డి (మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్), రాహుల్ అన్వత్ (అసిస్టెంట్ ప్రొఫెసర్)తో పాటు అధ్యా పకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## బైంసా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** బైంసా మున్సిపాలిటీకి చెందిన కార్మికుల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. మంగళవారం బైంసా మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఆమెను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ కార్మికులతో మాట్లాడుతూ, వారి సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నూ రాణించాలని డీఎస్పీ జీవన్రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాప్రియదర్శిని స్టేడియం లో మంగళవారం కాకతీయ యూనివర్సిటీ ఆదిలా బాద్ జోన్ (ఉమ్మడి జిల్లా) క్రికెట్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. క్రీడారంగంలో రాణించిన వారికి గొప్ప భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే క్రీడలపై దృష్టి సారిస్తే గొప్ప క్రీడాకారులుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రు లు విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిని అన్ని విధాలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థు లు జోనల్, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటా లని పిలుపునిచ్చారు. పోటీల ఆర్గనైజర్ డీ సందీప్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఖమ్మం వేదికగా నిర్వహించనున్న ఇంటర్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయను న్నట్లు తెలిపారు. ఈ పోటీలు జనవరిలో 3నుంచి5వరకు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్.శ్రీచరణ్ (కెప్టెన్), షేక్ అమాన్, ఎ.సాయికిరణ్ యాదవ్, సీహెచ్ పవన్కుమార్, సీహెచ్ వినయ్, ఎం.సుధీర్, జీ వంశీ, ఎం. ఆకాశ్, రాథోడ్ మిథల్ రాజ్, కొట్నాక్ లక్ష్మణ్, టీ కార్తిక్, బీ సిద్ధార్థ, ఆర్ వివేక్, ఆర్ ఆకాశ్, ఎల్.కిరణ్, ఝల్బల్వార్ సాయి ప్రసాద్, స్టాండ్ ఆటగాళ్లుగా డీ రవికిరణ్, ఎన్.నర్సింహ, కే పొల్లు ఎంపికైనట్లు తెలిపారు. డీటీఎస్వో పార్థసారథి, వాగ్దేవి కళాశాల చైర్మన్ బిలాల్, పీడీలు అనిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడిలో ఉపసర్పంచ్ కుర్చీ లొల్లి

**వాంకిడి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి మేజర్ గ్రామ పంచాయతీ వివాదాలకు కేంద్ర బిందువుగా మారిందని చెప్పాలి. ఇప్పటికే సర్పంచ్, ఉపసర్పంచ్ లు తమ మద్దతు దారులైన వార్డు సభ్యులతో వేర్వేరుగా ప్రమాణస్వీకారం నిర్వహించారు. అయితే సర్పంచ్ ప్రమాణస్వీకారం రోజు స్టేజిపై తమకు కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకుండా అవమానించారంటూ ఉపసర్పంచ్ వర్గానికి చెందిన వార్డు సభ్యులు తొలి పాలకవర్గ సమావేశంలోనే గ్రామ కార్యదర్శి శివ్ కుమార్‌తో లొల్లి చేశారు. ఇక తాజాగా ఇప్పుడు సర్పంచ్ గదిలో ఉన్న ఉపసర్పంచ్ కుర్చీని తొలగించారంటూ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి వార్డు సభ్యులు ఆందోళన చేపట్టారు. కార్యదర్శి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. గ్రామకార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని.! మొదటి నుండి తమ పట్ల చిన్నచూపు చూస్తున్నారని వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ గ్రామ కార్యదర్శి మాకొద్దని.. ఇతని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి పలు గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లు మద్దతు పలికారు. నేను లేనప్పుడు ఉపసర్పంచ్‌గా మీరు మీ బాధ్యులు



నిర్వహించాలని సర్పంచ్ సతీష్ ఉపసర్పంచ్‌కు సూచించారు. అంతే కానీ అనవసరమైన రాద్ధాంతం చేస్తూ.. సిబ్బందిపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. కుర్చీ కోసం లొల్లి చేయకుండా.. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేద్దామన్నారు. ఉపసర్పంచ్‌కు తనకు ఎలాంటి విభేదాలు లేవన్నారు.









# పవిత్ర గంగాజలం కోసం పాదయాత్ర

- ముగిసిన నాగోబాత జాతరత ప్రచారం
- నాగోబా జాతరకు అంకురార్పణ
- హస్తిన మడుగుకు మెస్రం వంశీయులు
- మురాడి నుంచి మొదలైన 'పవిత్ర' పాయాత్ర
- అడవి దారుల్లో కాలినడకన గంగాజలానికి..
- భక్తిత శ్రద్ధలతో మెస్రం వంశీయుల కలశ పూజలు
- 7న జలం సేకరించి తిరుగుపయనం
- 18న మహాజపూజతో జాతర ప్రారంభం

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
కేస్లాపూర్ నాగోబా మహాపూజకు అవసరమైన పవిత్ర గంగాజల సేకరణకు మెస్రం వంశీ యులు మంగళవారం పాదయాత్ర ప్రారంభించారు. మహాపూజపై కటోడ మెస్రం హనుమంత్‌రావ్, పర్ధాన్ మెస్రం దాదారావ్ ప్రచారం ముగించుకుని కేస్లాపూర్‌కు చేరుకున్న విషయం తెలుసుకున్న ఉ మ్మడి జిల్లా మెస్రం వంశీయులు మంగళవారం మధ్యాహ్నం గ్రామంలోని నాగోబా మురాడి వద్ద సమావేశమయ్యారు. గంగాజల సేకరణ పాదయాత్ర, జాతర నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ఝారి (కలసం) దేవతకు వంశీయులు, గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అనంతరం పవిత్రమై గంగాజల సేకరణ పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశ అల్లుళ్లు, ఆడబిడ్డలు బూందో (కానుక) పట్టగా పెద్దలు కానుకలు వేసి ముందుకుసాగారు. పాదయాత్రగా బయల్దేరి మొదటిరోజు కేస్లాగూడలో బసచేశారు. ఈ నెల 31న మండలంలోని చిలటిగూడ, జనవరి 1న నార్నూర్ మండలం మాన్కపూర్, 2న జైనూర్ మండలం మామడ, 3న డబోలి, 4న సిర్పూర్(యూ) మండలం దనోర, 5న జన్నారం మండలం ఇస్లాంపూర్, 6న దస్తురాబాద్ మండలం నర్సింగ్‌పూర్‌లో బస చేయనున్నారు. 7న గోదావరి నది హస్తిన మడుగుకు చేరుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి గంగాజలాన్ని సేకరించనున్నారు. తిరిగి పవిత్ర గంగాజలంతో బయల్దేరి 9న జైనూర్ మండలం కటోడ(పూజారి) మెస్రం హనుమంత్‌రావ్ గ్రామమైన గౌరికి చేరుకుంటారు. గంగాజలాన్ని గ్రామ పొలిమేరలో భద్రపరిచి తమతమ గ్రామాలకు వెళ్లనున్నట్లు వారు తెలిపారు. జనవరి 14న ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం గ్రామ సమీపంలోగల మర్రి చెట్టు (వడమర) వద్దకు చేరి బస చేయనున్నారు. మర్రిచెట్టు వద్ద జనవరి 15,16,17 తేదీల్లో సంప్రదాయ, తూమ్(కర్మఖాండ) పూజలు చేయనున్నారు. పుష్య మాస అవమాస్యను పురస్కరించుకుని జనవరి 18న రాత్రి 10.30 గంటల సమయంలో పవిత్ర గంగా జలంతో ఆలయాన్ని శుద్ధిచేస్తారు. అనంతరం మహాపూజ నిర్వహించి జాతర ప్రారంభిస్తారు.

**భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించాలి.**
గంగాజలం సేకరణ పాదయాత్రలో పాల్గొన్న వంశీయులు నియమనిష్టలు, భక్తిశ్రద్ధలతో ఉండాలని, బడికి వెళ్లే విద్యార్థులు వద్దని, సెల్‌ఫోన్‌లు తీసుకెళ్లరాదని ఎప్పటిలాగే పెద్దలు నిర్ణయించారు. మంగళవారం కేస్లాపూర్ నాగోబా మురాడి వద్ద సమావేశమైన ఉమ్మడి జిల్లా మెస్రం వంశీయులు గంగాజల సేకరణ యాత్రలో పాల్గొనేవారికి ఆధ్యాత్మిక సలహాలు, సూచనలు చేశారు. మార్గమధ్యలో బస చేసిన గ్రామాల నుంచి బంధువుల ఇళ్లకు గాని లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లరాదని సూచించారు. విద్యార్థులను తీసుకువచ్చి వారి చదువులకు ఆటంకం కలిగించవద్దని నిర్ణయించారు. వంశ పెద్దల నిర్ణయాలకు అందరూ కట్టుబడి నియమనిష్టలతో గంగాజల సేకరణ యాత్రతో పాటు నాగోబా పూజలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్, సర్పంచ్ మెస్రం తుకారాం, వంశ పెద్దలు మెస్రం చిన్నుపటే ల్, బాదిరావ్, కోసేరావ్, ఆనం టర్రావ్, పర్ధాన్ సమాజ్ పెద్ద మెస్రం దాదారావ్, వంశ ఉద్యోగులు మెస్రం సోనేరావ్, మెస్రం శేఖర్బాబు, మెస్రం దేవావ్, మెస్రం కోసేరావ్ తదితరులున్నారు.





మేడిగూడ ఆశ్రమ పాఠశాల

## హెడ్‌మాస్టర్ సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన ఐటిడిఏ పీఓ యువరాజ్

**ఇచ్చోడ, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఇచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ ఆర్.స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) యువరాజ్ మార్మాట్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందించాల్సిన భోజనాన్ని నిర్దేశిత మెనూ ప్రకారం అందించకపోవడం, భోజన నాణ్యత లోపించడం, కొన్ని సందర్భాల్లో విద్యార్థులకు సరిపడా భోజనం ఇవ్వకపోవడం వంటి అంశాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై నిర్వహించిన ప్రాథమిక విచారణలో ఆరోపణలు నిజమని తేలినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా, పాఠశాల హాజరు పట్టికలో వాస్తవానికి కంటే ఎక్కువ మంది విద్యార్థుల హాజరును నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ప్రయత్నించినట్లు కూడా గుర్తించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్న ప్రాజెక్ట్ అధికారి హెడ్‌మాస్టర్ ఆర్. స్వర్ణలతను తక్షణమే సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సందర్భంగా పీఓ స్పష్టం చేశారు.

# సదర్మాట్ బ్యారేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి

నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
మిగిలి ఉన్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మిస్తున్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యారేజీ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని తెలిపారు. మిగిలి ఉన్న చిన్న చిన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ బ్యారేజీ వినియోగంలోకి వస్తే దాదాపు 18 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరం అని వివరించారు. ఆయకట్టు రైతులకు అధికారులు బ్యారేజీ నిర్మాణం, ఆయకట్టు వివరాలు మ్యాపుల ద్వారా వివరించారు. పలువురు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ బ్యారేజీ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జంగుబాయి ఆలయ అభివృద్ధికి చర్యలు

ఆదిలాబాద్ ఎంపీ గొడెం నగేష్



**కెనమెరి, డిసెంబర్ 30 (ప్రభాత సమాచారం)**
జంగుబాయి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎంపీ గొడెం నగేష్ అన్నారు. కెరమెరి మండలం కోటపరందోళి గ్రామంలో మంగళవారం నిర్వహించిన జంగుబాయి జాతరలో కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, యావత్‌మాల్(మహారాష్ట్ర) ఎమ్మెల్యే తోడసం రాజుతో కలిసి ఆలయ క్షేత్రాన్ని సందర్శించారు. జంగుబాయి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పవిత్రమైన పుష్యమాసంలో జంగుబాయి క్షేత్రంలో నిర్వహిస్తున్న జాతరకు తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అన్నారు. తదనగుణంగా క్షేత్రంలో జాతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జంగుబాయి దేవతను భక్తితో కొలుస్తారని, ప్రకృతి ఒడిలో సహజ సిద్ధంగా జంగుబాయి దేవత కొలువై ఉందని తెలిపారు. గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని చెప్పారు. భవిష్యత్‌తరాలకు అందించాలని, వచ్చే రోజుల్లో జంగుబాయి క్షేత్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. రహదారి సౌకర్యం, ఆలయ క్షేత్రం చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి వసతి కల్పిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జంగుబాయి ఉత్సవాలకు ప్రభుత్వం ద్వారా ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. దర్శనానికి వచ్చే భక్తులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు, రహదారి, ప్రహరీ, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర కలిగిన జంగుబాయి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపడుతామన్నారు. యావత్‌మాల్ ఎమ్మెల్యే రోజు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఇరురాష్ట్రాల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఆలయ అభివృద్ధికి చర్యలు చేపడుతామన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతి పత్రం సమర్పించారు. అంతక ముందు కటోడీలు జాతరకు వచ్చిన అతిథులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఛైర్మన్ సలాం శ్యాంరావు, అధ్యక్షుఓడు జాకు, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీపీవో భిక్షపతి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొన్నారు.